


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 23 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 91 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బ్యాంకు రుణాలు రూ.21,047 కోట్లు..!





# బాంబుల వర్షం

ఇరాన్ అణు కేంద్రాలపై.. అమెరికా బాంబుల వర్షం
2 వారాల గడువిచ్చి రెండ్రోజుల్లోనే
రంగంలోకి దిగిన అగ్రరాజ్యం
ఫోర్డ్, ఇస్ఫహాన్, నటాంజ్ కేంద్రాలపై బంకర్ బస్టర్ బాంబులతో బీభత్సం
ఒక్క ఫోర్డోపైనే 12 జీబీయూ-57 బాంబులు
30 దాకా తొమహాక్ క్షిపణులతో దాడులు
ఇరాన్ అణు కార్యక్రమాన్ని నాశనం చేశాం
దాడుల తర్వాత వైట్‌హౌసలో ట్రంప్ ప్రకటన
అధికార మార్పిడి తర్వాతే శాంతి స్థాపన
ఇరాన్ నాయకత్వ మార్పుపై నెతన్యాహు
ప్రతీకారం తప్పదన్న ఇరాన్.. రష్యాతో చర్చలు
అణు ఒప్పందం నుంచి వైదొలుగుతాం: ఇరాన్
అత్యంత సురక్షిత బంకర్‌కు తరలిన ఖమేనీ
ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేసిన ఇరాన్
టెల్‌అవీవ్, హైఫా, గలీలి, క్రయోట్, ఆరాలో నష్టం
ఇరాన్‌పై కొనసాగిన ఇజ్రాయెల్ దాడులు

**టెల్‌అవీవ్/టెహ్రాన్/న్యూయార్క్/న్యూఢిల్లీ, జూన్ 22:**
ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో అమెరికా రంగంలోకి దిగింది. అగ్రరాజ్యం బీ2 బాంబర్లతో విరుచుకుపడింది. ఇరాన్‌లోని ఫోర్డ్, ఇస్ఫహాన్, నటాంజ్ అణు కేంద్రాలపై బీయూ-57 బంకర్-బస్టర్ బాంబులు, తొమహాక్ క్షిపణులతో భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో మూడు అణుకేంద్రాలు నేలమట్టమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిలువరించినట్లు.. ఈ విషయంలో తమ లక్ష్యాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. అమెరికా సహకారానికి ఇజ్రాయెల్ కృతజ్ఞతలు తెలపగా.. ఇరాన్ అగ్గిమీద గుగ్గిలమైంది. "అమెరికా యుద్ధాన్ని ప్రారంభించింది. ముగించడం మా వంతు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. రష్యా మాజీ అధ్యక్షుడు మెద్వెదెవ్ ఏకంగా "ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకుంటే.. ఆ దేశానికి న్యూక్లియర్ వార్‌హెడ్లను అందజేయడానికి ఎన్నో దేశాలు సిద్ధంగా ఉన్నాయి" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ప్రేరేపిత మిలిటెంట్ గ్రూపులు హౌతీ, హమాస్ కూడా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికాను హెచ్చరించాయి. అమెరికా దాడులకు ప్రతిగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర క్షిపణి దాడులు జరిపింది. టెల్‌అవీవ్, హైఫా తదితర ప్రాంతాల్లో తీవ్ర నష్టం నమోదైంది. తమ అమ్ముల పొదిలోని 'కోరంషహర్-4 మిసైల్'ను తొలిసారి ప్రయోగిస్తామని ఐఆర్‌జీసీ ఆదివారం ఉదయం ప్రకటించగా.. సాయంత్రానికి ఆ క్షిపణులను నిల్వ ఉంచిన కేంద్రాలను ఐడీఎఫ్ ధ్వంసం చేయడం గమనార్హం..!

**రెండ్రోజుల్లోనే ట్రంప్ స్పందన..**

ఇరాన్‌కు రెండు వారాల సమయం ఇస్తున్నట్లు శుక్రవారం ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రెండ్రోజుల్లోనే రంగంలోకి దిగారు. ఆదివారం తెల్లవారుజామున ప్రణాళికను అమలు చేసి, సగం ప్రపంచం నిద్ర లేచేలోపే "ఫోర్డ్, నటాంజ్, ఇస్ఫహాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. ఈ మూడు అణుస్థావరాలపై తాము విజయవంతమైన దాడిని పూర్తిచేశామని వైట్‌హౌసలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రపంచంలో మరే మిలటరీ ఇలా చేయలేదంటూ అమెరికా సైన్యాన్ని కొనియాడారు. "శాంతిని నెలకొల్పేందుకు ఇరాన్ ముందుకు రావాలి. లేకపోతే.. మళ్లీ దాడిచేస్తాం" అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఇరాన్ ప్రతీకారానికి దిగితే.. ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆ వెంటనే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్ ప్రభుత్వాధినేతలు అమెరికా దాడులను ధ్రువీకరించినట్లు ఐఎసఆర్‌జీ అనుబంధ మీడియా ఐఎసఎన్‌ఏ వెల్లడించింది."యుద్ధం ఇప్పుడే ప్రారంభమైంది" అని పేర్కొంది.

## నక్సలైట్లను ఈ వర్షాకాలంలో
# నిద్రపోనీయం

### ఆపరేషన్ కొనసాగిస్తాం.. చర్చలు అవసరం లేదు
### కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు


రాయ్‌పూర్, జూన్ 22: నక్సలైట్ల ఏరివేత కార్యక్రమాలను కొనసాగిస్తామని, ఈ వర్షాకాలంలోనూ వాటికి విరామం ఇవ్వబోమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ప్రతి ఏటా వర్షాకాలంలో నదులు పొంగడం కారణంగా దట్టమైన అడవుల్లో నక్సలైట్ల ఏరివేత ఆపరేషన్‌ను నిలిపివేస్తుంటామని, ఈ సారి మాత్రం అలా చేయబోమని చెప్పారు. గాలింపు చర్యలు కొనసాగించి నక్సలైట్లకు విశ్రాంతి లేకుండా చేస్తామని అన్నారు. 31/3 లక్ష్యాన్ని-(2026 మార్చి 31 నాటికి నక్సలైట్లను లేకుండా చేయాలన్న టార్గెట్‌ను)



## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# విచారణకు రండి

### పీసీసీ లీగల్ సెల్ కామారెడ్డి జిల్లా చైర్మన్ దేవరాజుగౌడ్‌కు సిట్ ఆదేశాలు

కామారెడ్డి, జూన్ 22: గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పీసీసీ లీగల్ సెల్ కామారెడ్డి జిల్లా చైర్మెన్ దేవరాజు గౌడ్ ఫోన్‌ను ట్యాపింగ్ చేసినట్లు తేలడంతో విచారణకు హాజరుకావాలని ఆయన్ను సిట్ బృందం ఆదేశించింది. కామారెడ్డిలో పోటీ చేసిన కేసీఆర్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు ముఖ్య నేతల ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపణలు వచ్చాయి.
నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేయగా




## రాబోయే రెండు, మూడు రోజులు వర్షాలు..




## జూరాల ప్రాజెక్ట్‌కు కొనసాగుతున్న వరద..

### అధికారులు అప్రమత్తం !



## మన విమానాలకు మరింత భారం!

### ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో యూరప్ దేశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు



# బాంబుల వర్షం

ఇరాన్‌పై దాడుల సందర్భంగా అమెరికా తమతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకుందని ఐడీఎఫ్ తెలిపింది. కాగా.. ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ అణు కార్యక్రమం కేవలం ఆర్నెల్లు వాయిదా పడుతుందని, అందుకే దాన్ని మూడేళ్లకు పొడిగించేలా అమెరికా రంగంలోకి దిగిందని 'న్యూయార్క్ టైమ్స్' పేర్కొంది. ట్రంప్ కూడా "ఇజ్రాయెల్ 75% కార్యక్రమాన్ని పూర్తిచేస్తే.. మేము మిగతా 25% దాడులతో ఓ ముగింపునిచ్చాం" అని వ్యాఖ్యానించారు.

అప్పుడే శాంతి: నెతన్యాహు

ఇరాన్ భవితవ్యం నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అధికార మార్పిడి జరిగితేనే శాంతి జరుగుతుందని పరోక్షంగా అన్నారు. ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడి తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. "ట్రంప్‌నకు కృతజ్ఞతలు. ట్రంప్, నేను తరచూ చెబుతుంటాం. శాంతి అనేది బలప్రయోగం ద్వారానే సాధ్యం. అందుకు ఓ ప్రతినిధి(ఇరాన్ అధికార మార్పును ఉద్దేశించి) అవసరం. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ప్రభుత్వాన్ని కూలదోయడానికి.. అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలను నాశనం చేయడానికి ట్రంప్ చేసిన సాహసాన్ని చరిత్ర గుర్తుంచుకుంటుంది. ఈ నిర్ణయం పశ్చిమాసియా శ్రేయస్సు, శాంతి భవితకు దారితీస్తుంది" అని వ్యాఖ్యానించారు.

అమెరికాతో చర్చల్లేవు: ఇరాన్

తమ అణు కేంద్రాలపై అమెరికా దాడిని ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ప్రతిస్పందన కోసం అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి వ్యాఖ్యానించారు. ఐక్య రాజ్య సమితి(ఐరాస) చార్టర్, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించిందని ఆరోపించారు. "అమెరికా చర్యలు తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయి. దీనిపై ఐరాసలో ప్రతి సభ్యదేశం ఆందోళన తెలపాలి. ఇరాన్ సార్వభౌమత్వాన్ని, ప్రజలను రక్షించడానికి అన్ని అవకాశాలను వినియోగించుకుంటాం. ఇప్పుడే రష్యాకు వెళు _న్నాను. సోమవారం ఉదయం పుతిన్‌తో భేటీ అవుతాను. తదుపరి కార్యాచరణను ఆ తర్వాత ప్రకటిస్తాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇక అమెరికాతో చర్చలుండవని తేల్చిచెప్పారు. అణు ఒప్పందం నుంచి వైదొలగుతామని ప్రకటించారు. అమెరికా యుద్ధాన్ని ప్రారంభించిందని, ఇరాన్ ముగింపునిస్తుందని వ్యాఖ్యానించారు. ఇక, ఇరాన్ ప్రభుత్వం అమెరికా దాడికి ముందే శుద్ధి చేసిన యురేనియంను ఫోర్డో నుంచి ఇతర ప్రాంతాలకు తరలించినట్లు రాయిటర్స్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఒకట్రెండ్రోజుల ముందు ఆ ప్రాంతంలో కిలోమీటర్ల కొద్దీ ట్రక్కులు మోహరించిన ఉపగ్రహ చిత్రాలను ఆధారాలుగా చూపింది.

హెూర్ముజ్ మూసివేతకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం

సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ నిర్ణయం తర్వాత అమలు

40. %యిజూస్త్ర

%టెహ్రాన్, జూన్ 22: తమ అణుకేంద్రాలపై అమెరికా దాడుల నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్‌కు అత్యంత కీలకమైన హెూర్ముజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అంశంలో ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోగానే ఇది అమలులోకి వస్తుంది. అయితే హెూర్ముజ్ జలసంధి మూసివేత నిర్ణయం ఇరాన్‌కు ఆర్థిక ఆత్మహత్యగా మారుతుందని అమెరికా హెచ్చరించింది. జలసంధిని మూసివేయకుండా చూడాలని చైనాకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సూచించారు. చమురు ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న ఇరాక్, సౌదీ అరేబియా, ఇరాన్, యూఏఈ, ఓమన్ దేశాల నౌకలు రాకపోకలు సాగించేది హెూర్ముజ్ జలసంధి గుండానే. ఆయా దేశాల నుంచి చైనా, భారత్, జపాన్, కొరియా దేశాల చమురు, ఎల్ఎన్‌జీ దిగుమతులకు ఇదే ప్రధాన ఆధారం. ప్రపంచవ్యాప్తంగా నిత్యం వినియోగించే చమురులో 20%, సహజవాయువులో 25% పర్షియన్ గల్ఫ్ నుంచి ఈ జలసంధి గుండానే ప్రయాణిస్తుంది. ఈ నేపథ్యంలో హెూర్ముజ్ జలసంధిని మూసివేస్తే భారత్‌కు కూడా తిప్పలు తప్పవు. ఎందుకంటే మన ముడి చమురు అవసరాల్లో 90 శాతం, గ్యాస్ అవసరాల్లో 50 శాతానికి దిగుమతులే మార్గం.

బంకర్‌లోకి ఖమేనీ

ఇరాన్‌పై అమెరికా దాడి నేపథ్యంలో సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీని ఐఆర్‌జీసీ మరింత సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు పాశ్చాత్య మీడియా పేర్కొంది. లెబనాన్‌లో హిజ్బుల్లా నేతలు బంకర్లలో ఉండగానే ఇజ్రాయెల్ మట్టుబెట్టిన విషయం తెలిసిందే..! ఈ అనుభవాల నేపథ్యంలో ఖమేనీని అతను ఉంటున్న బంకర్ నుంచి అత్యంత సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. ప్రస్తుతం ఖమేనీ ఉన్న బంకర్‌లో ఎలాంటి సిగ్నళ్లు ఉండవని, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్‌ను పూర్తిగా నిలిపివేసినట్లు తెలిసింది.

ఇరాన్ నుంచి మరో 311 మంది భారతీయుల తరలింపు

న్యూఢిల్లీ, జూన్ 22: యుద్ధ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఇరాన్‌లో ఉన్న భారతీయులను ప్రభుత్వం సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ఆదివారం ఇరాన్‌లోని మష్హద్ నగరం నుంచి న్యూఢిల్లీకి ప్రత్యేక విమానం ద్వారా 311 మందిని తీసుకొచ్చింది. భారతీయులను తిరిగి తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా ఆపరేషన్ సింధు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీంతో ఇంతవరకు ఇరాన్ నుంచి 1,428 మంది భారతీయులను తరలించినట్టయిందని విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు.

దాడులు జరిగాయిలా..

ఇజ్రాయెల్ కాలమానం ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున..

2.42: అమెరికాకు చెందిన ఆరు స్టెల్త్ బీ2 బాంబర్లు ఇరాన్‌ను సమీపించాయి. వాటిని కవర్ చేస్తూ.. 125 దాకా యుద్ధ విమానాలు, ఇంధన ట్యాంకర్ జెట్లు దూసుకువచ్చాయి.

3.03: ఇరాన్‌కు మరో అవకాశమిస్తున్నట్లు తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ప్రకటన.

4.00: అమెరికా యుద్ధ విమానాలు 'రయ్'మంటూ ఇరాన్ గగనతలంపై దూసుకెళ్లాయి. కవరింగ్ విమానాలు తబ్రీజ్, టెహ్రాన్‌లో దాడులు చేస్తూ ముందుకెళ్లగా.. బీ2 బాంబర్లు ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ అణు కేంద్రాల వైపు విడిపోయాయి.

4.30: వైట్‌హౌస్ సిట్యుయేషన్ గదిలో ట్రంప్, ఇతర అధికారులు పర్యవేక్షిస్తుండగా.. 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరుతో.. ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ అణు కేంద్రాలను తుత్తునీయలు చేసిన అమెరికా బీ2 బాంబర్ విమానాలు. అదే సమయంలో 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న జలాంతర్గాముల నుంచి 30 తోమహాక్ క్షిపణుల ప్రయోగం. 25 నిమిషాల్లోనే 3 అణుకేంద్రాలపై భీకర దాడులు!

5.19: వైట్‌హౌసలో ట్రంప్ ప్రెస్‌మీట్! "అమెరికాకు, ఇజ్రాయెల్‌కు, ప్రపంచానికి ఇదో చరిత్రాత్మక సందర్భం..! ఇరాన్ ఇప్పటికైనా యుద్ధాన్ని విరమించేందుకు అంగీకారం తెలపాలి" అని ప్రకటన. ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ అణుకేంద్రాలను పూర్తిస్థాయిలో ధ్వంసం చేశామని వెల్లడి. పశ్చిమాసియాలో శాంతికి సమయం ఆసన్నమైందని వ్యాఖ్య..!

కొనసాగిన ఐడీఎఫ్ దాడులు

ఇరాన్‌పై ఐడీఎఫ్ దాడులు ఆదివారం ఉదయం నుంచి కొనసాగాయి. అమెరికా దాడులు ముగిసిన ఒకట్రెండు గంటల్లోనే.. ఐడీఎఫ్ వైమానిక దళం 8 క్షిపణి కేంద్రాలను ధ్వంసం చేసింది. డెజ్‌ఫోల్ విమానాశ్రయంలోని రెండు ఎఫ్-5 యుద్ధ విమానాలను ధ్వంసం చేసింది. సెంట్రల్ ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, ఆయుధ కర్మాగారం, క్షిపణి నిల్వల కేంద్రాలను నేలమట్టం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. మధ్యాహ్నం ఇస్ఫహాన్‌లోని విమానాశ్రయంలో ఉన్న సైనిక సదుపాయాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసిన ఐడీఎఫ్.. సాయంత్రం బుషెహర్‌లోని ఎయిర్‌పోర్టుపై దాడులు జరిపింది. బుషెహర్ అణు కేంద్రానికి అత్యంత సమీపంలో ఈ విమానాశ్రయం ఉంది.

# నక్సలైట్లను ఈ వర్షాకాలంలో నిద్రపోనీయం

సాధిస్తామని తెలిపారు. ఛత్తీసగఢ్ రాజధాని నవ రాయ్‌పూర్‌లోని అటల్‌నగర్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఈ వర్షాకాలంలోనూ నిరంతరం గాలింపు చర్యలు చేపట్టి నక్సలైట్లకు నిద్రలేకుండా చేస్తామని తెలిపారు. నక్సలైట్లతో చర్చలు జరిపేది లేదని స్పష్టం చేశారు. ఆయుధ పోరాటానికి స్వస్తి చెప్పి జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. ప్రభుత్వం ఆకర్షణీయమైన లొంగుబాటు విధానాన్ని ప్రకటించిందని, దాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. లొంగిపోయేవారిని హృదయపూర్వకంగా స్వాగతిస్తామని తెలిపారు. అలాంటివారికి ఛత్తీసగఢ్, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని, ఇంకా ఎక్కువ సాయం చేస్తామని ప్రకటించారు.

పహల్గాం ఉగ్రవాదులకు ఆశ్రయమిచ్చిన ముగ్గురి అరెస్టు

ఇదిలా ఉండగా, పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరులకు ఆశ్రయం కల్పించిన ఇద్దరిని ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఈమేరకు ఎన్ఐఏ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. "ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్ అనే ఇద్దరు స్థానికులను అదుపులోకి తీసుకున్నాం. వారు దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదుల గురించిన వివరాలను వెల్లడించారు. పహల్గాం దాడికి పాల్పడిన వారు పాకిస్థాన్ దేశీయులని, నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తయిబాకు చెందినవారని వారు వెల్లడించారు. దాడికి ముందు ఉగ్రవాదులని తెలిసే.. వారికి ఆ ఇద్దరు ఆశ్రయం కల్పించారు" అని ఎన్ఐఏ పేర్కొంది.

# మన విమానాలకు మరింత భారం!

న్యూఢిల్లీ, జూన్ 22: ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం, అమెరికా కూడా రంగంలోకి దిగి దాడులు చేయడంతో పర్షియన్ గల్ఫ్‌లో గగనతలం ప్రమాదకరంగా మారింది. దీనితో భారత్ నుంచి యూరప్ దేశాలకు ప్రయాణించే విమానాలు మరింత చుట్టూ తిరిగి ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే పాకిస్థాన్ గగనతలాన్ని భారత విమానయాన సంస్థలు వినియోగించడం లేదు. ఇప్పుడు పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్నీ వినియోగించలేకపోవడంతో.. యూరోపకు వెళ్లే విమానాలు ఒమన్, సౌదీ అరేబియా, ఈజిప్ట్ మీదుగా... లేదా హిందూకుష్ పర్వత శ్రేణులు, చైనా, తజకిస్తాన్ మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాలి.

యూరప్ దేశాల నుంచి భారత్ సహా పలు దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలకు వచ్చే విమానాలన్నీ కూడా చుట్టూ తిరిగి ప్రయాణించాల్సిందే. దీనితో సుమారు రెండు, మూడు గంటల పాటు అదనంగా ప్రయాణించాల్సి ఉంటుందని అంచనా. దీనికి అదనంగా ఖర్చయ్యే ఇంధనం, అవసరమైతే మధ్యలో ఆగి ఇంధనం నింపుకోవడం, ఈ జాప్యంతో విమానాల నిర్వహణ షెడ్యూల్ మారడం వంటివి విమానయాన సంస్థలకు తీవ్ర భారం కానున్నాయి. ఢిల్లీ నుంచి ఫ్రాంక్‌ఫర్ట్ (జర్మనీ), జ్యూరిచ్(స్విట్జర్లాండ్)లకు వెళ్లే విమానాలు, వాటి తిరుగు సర్వీసులను రద్దు చేసినట్టు ఎయిరిండియా తెలిపింది.

# బ్యాంకు రుణాలు రూ. 21,047 కోట్లు..!

మెట్రో రెండో దశకు అంతర్జాతీయ బ్యాంకుల నుంచి నిధులు

'జైకా'తో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ సంప్రదింపులు

హైదరాబాద్ సిటీ, జూన్ 22 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వచ్చే ఎన్నికల్లోపు ప్రాజెక్టుకు సంబంధించి కనీసం 50 శాతం పనులైనా పూర్తి చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకుంది. నిధుల్లో తమ వాటాను ఇవ్వడంతోపాటు కేంద్రం, అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకొచ్చే రుణాల కోసం కసరత్తు చేస్తోంది. మెట్రో రెండో దశ పనులను పార్ట్-ఏ, పార్ట్-బీ కింద 8 కారిడార్లను ప్రతిపాదించి రూ. 43,848 కోట్లు నిధులు కేటాయించారు. ఈ నిధుల్లో సింహభాగాన్ని అంతర్జాతీయ బ్యాంకుల నుంచి రుణంగా సేకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మొత్తం రూ. 43,848 కోట్లలో 48శాతం అంటే రూ. 21,047.04 కోట్ల ను అంతర్జాతీయ బ్యాంకుల నుంచి రుణాలుగా సేకరించనున్నారు.

రెండు నెలల క్రితం జపాన్ పర్యటనకు వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు అక్కడి జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా) ప్రతినిధులతో సమావేశమై నిధుల అంశంపై చర్చించారు. కేంద్రం ప్రభుత్వం డీపీఆర్‌కు అనుమతి ఇచ్చిన వెంటనే సాయం చేయాలని కోరారు. మరోపక్క, మెట్రో రెండో దశ పార్ట్-ఏలో ప్రతిపాదించిన 5 కారిడార్లకు కేంద్రం నుంచి అనుమతి పొందేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కాగా, పార్ట్-ఏ, పార్ట్-బీ కింద చేపట్టనున్న పనులకు అవసరమైన నిధుల్లో 4శాతం.. అనగా రూ. 1,753 కోట్లను పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) కింద సేకరించాలని అనుకుంటున్నారు. ప్రాజెక్టుకు అవసరమయ్యే మొత్తం నిధుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాను మినహాయిస్తే.. బ్యాంకులు, పీపీపీ కింద రూ. 22,800 కోట్లు వరకు సేకరించనున్నారు.

# రాబోయే రెండు, మూడు రోజులు వర్షాలు..

హైదరాబాద్ : తెలంగాణలో రాబోయే కొన్ని రోజులు వాతావరణ పరిస్థితులు అస్థిరంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. జూన్ 22 నుండి 25 వరకు రాష్ట్రంలో మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది.

ఈ సమయంలో రాష్ట్రంలో ఉరుములు, ఈదురుగాలులతో పాటు మోతాదైన వర్షాలు పడే అవకాశం ఉంది. అయితే, భారీ లేదా అతి భారీ వర్షాల హెచ్చరిక ఇప్పటివరకు లేదు. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

రాష్ట్రంలో ఉరుములు, ఈదురుగాలులతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారలు పేర్కొన్నారు. అయితే, భారీ లేదా అతి భారీ వర్షాల కురుస్తాయని హెచ్చరిక లేనప్పటికీ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

దేశంలోని దక్షిణ, మధ్య ప్రాంతాలలో చురుగ్గా ఉండే ద్రవిడ రుతుపవనాల ప్రభావం కారణంగా ఈ వాతావరణ మార్పులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో మెరుపులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. జూన్ 26 నుండి వర్షపాతం తగ్గే సూచనలు ఉన్నాయని %×వీణ% వెల్లడించింది. అయితే, ప్రజలు స్థానిక వాతావరణ సమాచారాన్ని పర్యవేక్షించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో

# విచారణకు రండి

ఎన్నికల వ్యవహారాన్ని చూసుకున్న ఆయన సోదరుడు కొండల్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ముఖ్యనేతలపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిఘా పెట్టింది. క్రియాశీలకంగా పనిచేసిన దేవరాజు గౌడ్ ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ బృందం గుర్తించింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు దేవరాజ్‌కు ఫోన్‌చేసి వారం రోజుల్లో జూబ్లీహిల్స్ పీఎస్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు.

# జూరాల ప్రాజెక్ట్‌కు కొనసాగుతున్న వరద..

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ (%ూబీు%) వద్ద వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ప్రాజెక్ట్ నీటి మట్టం ప్రస్తుతం 317.800 మీటర్లు (1,042.651 అడుగులు)గా నమోదై ఉంది. ఇది పూర్తిస్థాయి రిజర్వాయర్ మట్టమైన 318.516 మీటర్లకు అత్యంత సమీపంలో ఉంది. దీంతో ప్రాజెక్ట్ భద్రతకు సంబంధించి అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

ప్రాజెక్టు మొత్తం నిల్వ సామర్థ్యం 9.657 టిఎంసీలు కాగా, ప్రస్తుతం 8.222 టిఎంసీల నిల్వ ఉంది.

ప్రస్తుతం ప్రాజెక్ట్‌కు 72,000 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. దీనిని నియంత్రించేందుకు అధికారులు 5 గేట్ల ద్వారా 20,070 క్యూసెక్కులు, పవర్‌హౌస్ ద్వారా 36,415 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. అదనంగా, 44 క్యూసెక్కులు ఆవిరైపోతున్నాయి.

నీటి వినియోగ పరంగా, కోయిలసాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కులు, కుడి ప్రధాన కాలువ ద్వారా 485 క్యూసెక్కులు తీసుకుంటున్నారు. మొత్తంగా 57,329 క్యూసెక్కుల నీరు జూరాల ప్రాజెక్ట్ నుంచి విడుదలవుతోంది.

ఈ వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు ప్రాజెక్ట్ భద్రతను పర్యవేక్షిస్తూ, వరదనీటిని నియంత్రితంగా విడుదల చేస్తున్నారు. వర్షాలు కొనసాగితే మిగతా లిఫ్ట్ ప్రాజెక్టులు, కాలువల ద్వారా నీటి వినియోగం పెరిగే అవకాశముంది. ప్రజలకు హెచ్చరికలు జారీ చేయడం, లోతట్టు ప్రాంతాలకున్న ప్రజలను అప్రమత్తం చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారు.

## బోధనాస్పత్రులకు కలెక్టర్ల వైద్యం!

హైదరాబాద్, జూన్ 22 :

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాస్పత్రుల అభివృద్ధి, అత్యుత్తమ సేవలు అందేలా చూసే బాధ్యతను ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. గ్రామీణ ప్రాంతాల రోగులు బోధనాస్పత్రికి వచ్చేలా చూడటం నుంచి వైద్య కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేదాకా కీలక అంశాలను పర్యవేక్షించాలని సూచించింది. దీనితోపాటు వైద్య కళాశాలల్లో లోపాలు, మౌలిక సదుపాయాల లేమిని గుర్తించేందుకు ఏర్పాటు చేసిన 'మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)'ల్లోనూ జిల్లా కలెక్టర్లను భాగస్వామ్యం చేసింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు (జీవో నం. 276) జారీ చేసింది. తెలంగాణలో 34 ప్రభుత్వ వైద్య కళాశాలలు, వాటికి అనుబంధంగా ఆస్పత్రులు ఉన్నాయి. హైదరాబాద్‌లో నాలుగు, జిల్లాల్లో 30 వైద్య కాలేజీలు, అనుబంధ ఆస్పత్రులు ఉన్నాయి. జాతీయ వైద్య కమిషన్ నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనల మేరకు వీటిలో 2028 జూన్ నాటికి.. అన్ని రకాల వసతులను కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందుకోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయనుంది.

కలెక్టర్లకు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు

వైద్య కళాశాలల్లో అధ్యాపకుల కొరతను సమీక్షించి, జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో వెంటనే భర్తీ చేయాలి.

బోధనాస్పత్రుల్లో రోగులకు అందిస్తున్న భోజనం ఎలా ఉంటోంది? కాంట్రాక్టర్లు డైట్ మెనూ పాటిస్తున్నారా అన్నది పర్యవేక్షించాలి. లోపాలు ఉంటే డైట్ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవచ్చు. వైద్య కాలేజీల అనుబంధ ఆస్పత్రుల్లో రోగులకు సేవలు, పారిశుద్ధ్యం, భద్రతను పర్యవేక్షిస్తూ చర్యలు చేపట్టాలి. ఆస్పత్రి అభివృద్ధి నిధులను పకడ్బందీగా వినియోగించి పనులు చేయాలి. జిల్లా పాలనా యంత్రాంగమంతా కలెక్టర్ చేతుల్లోనే ఉండే నేపథ్యంలో.. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ బోధనాస్పత్రులను ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం గ్రామాల నుంచి బోధనాస్పత్రులకు షటిల్ సర్వీస్ బస్సులను నడపాలి. బోధనాస్పత్రుల్లో ఔట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ సంఖ్యను పెంచడంపై దృష్టి పెట్టాలి. ఉచితంగా అందించే ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకోవాలి.

# అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి**
**ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు పొంగులేటి**



**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం మంత్రివర్యులు, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఏదులాపురం మున్సిపల్ ప్రాంతం నాయుడుపేట జంక్షన్ వద్ద 4 కోట్ల రూపాయలతో ఖమ్మం - మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు, పెద్దతండ గ్రామంలో ఖమ్మం - సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ యోగానంద సాయి ఆశ్రమం చల్లపల్లి గార్డెన్ వరకు కోటీ- 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గుదిమల్ల వాటర్ ట్యాంక్ నుండి బోడగుట్ట డొంక వరకు కోటి 21 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంవత్సరంన్నర కాలంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు ఎటు-వంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేపట్టామని అన్నారు. అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత తాను తీసుకుంటు-న్నానని అన్నారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ-ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, ఇఇ వి. యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవులను నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదు

**గొర్రెల పెంపకం దారుల సమావేశంలో యాదవ సంఘం నాయకుల డిమాండ్**





**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
ఖమ్మం జిల్లాలోనే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు-కు యాదవులు కీలక పాత్ర వహించారని, ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు-గా రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కలిగించకుండా మొండి చేయి చూపించిందని, భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలోగాని, జిల్లా రాష్ట్రస్థాయి నామినేట్ పదవులలోగాని యాదవులను నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం తప్పదని అఖిల భారత యాదవ మహాసభ, జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
అఖిలభారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెల సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జిల్లా గొర్రెలు పెంపకం దారుల సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నాడు ఖమ్మం బైపాస్ రోడ్ లోని స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా 1992- 93లో గొర్రెల సంఘాలను ఏర్పాటు- చేసింది, యాదవులకు గొర్రెల మేకల పెంపకం దారుల ఫెడరేషన్ ఏర్పాటు- చేసింది, ఫెడరేషన్‌కు నిధులు సమకూర్చింది తద్వారా ఎన్సిడిసి స్కీమును, తదితర స్కీములను ఏర్పాటు- చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గతంలో యాదవులను గుర్తించి రాజకీయ ప్రాధాన్యత కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, మళ్లీ ఇప్పుడు ఏర్పా-టైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం యాదవులను తప్పక గుర్తిస్తుందని, యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని సభాముఖంగా కోరారు. జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కురుమ సంఘంఅధ్యక్షులు చిన్నం మల్లేష్, ప్రధాన కార్యదర్శి పగడాల మధు, జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు అల్లిక అంజయ్య యాదవ్, మేకల నాగేశ్వరరావు లతో పాటు- సమావేశమంతా దాదాపు 30 సంవత్సరాలు పైబడి జిల్లా గొర్రెల సంఘాలను యాదవులను అభివృద్ధి పరుస్తూ చైతన్యం కలిగించిన మల్లిబాబు యాదవ్ కు రాష్ట్రస్థాయి నామినే-టె-డ్ పదవి కల్పించాలని ఏకవాక్య తీర్మానంతో డిమాండ్ చేశారు. యాదవులే రాజకీయ నిర్ణేతలుగా ఉండాలని, యాదవులు కురుమలు రాజకీయాలు వర్గాలు కతీతంగా ఏకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, గతంలో డిసిసిబి చైర్మన్ లాంటి పదవులు వచ్చాయంటే మనందరి ఐక్యత వలన సాధ్యపడిందని, ఇప్పుడు కూడా గొర్రెల సంఘాల హక్కుల కొరకు రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వక్తలు పిలుపునిచ్చారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు- చేయాలని, యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, కార్పొరేషన్ పరిధిలోని యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని, ఎన్సీడీసీ ఎస్ ఆర్ డి పి స్కీమును పునరుద్ధరించాలని, గొర్రెల మార్కెట్ యార్డ్ కొరకు కేటాయించిన స్థలమును అభివృద్ధి పరచాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని పలు డిమాండ్లు చేశారు. ఈ సందర్భంగా గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శిగా మేకల నాగేశ్వరరావు, మండలాల అధ్యక్షులు గా నేలకొండపల్లి - మల్లెబోయిన ఉపేందర్, రఘునాథపాలెం- మంద నాగేశ్వరరావు, తిరుమలాయపాలెం- మేకల సైదులు, ఖమ్మం రూరల్ -మెండె వెంకటేష్, గోపరాజు యాదవ్, వర్దబోయిన నరసింహారావు- ఏన్కూరు, మద్దిబోయిన పంపాద్రి - తల్లాడ, ఎనుముల రాము - కల్లూరు, పదిమల నరేష్- కొణిజర్ల, జెట్టి రామారావు - వేంసూరు, కర్రి కుటు-ంబరావు- పెనుబల్లి అదేవిధంగా తదితర మండలాలకు అధ్యక్ష నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు, చంద్రకాని గట్టయ్య, తెల్లబోయిన రమణ, గూదే భద్రయ్య, మల్లె పోయిన శ్రీనివాస్,తుప్పాతి. రవికుమార్, , ఎనుముల రుక్మిణి, కనక బండి విజయలక్ష్మి, నూకల సైదులు,
మొరిమేకల కోటయ్య, సత్తి వెంకన్న,బట్ట కోటేశ్వరరావు, జోనబోయిన పాపయ్య, మారుతి ఎట్టయ్య, బండారు రాములు, తదితర గొర్రెల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్.**




**ఖమ్మం నగరం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. ఆదివారం సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ- ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణా తరగతులు మూడో రోజు చౌడపు వెంకటేశ్వర్లు, సరస్వతి ఫంక్షన్ హాల్‌లో జరిగాయి. ఈ క్లాసులకి ప్రిన్సిపాల్‌గా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ- సభ్యులు ఎస్కే మీరా వ్యవహరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చేముందు స్విస్ బ్యాంకులో ఉన్న నల్ల డబ్బులు వెలికి తీసి ప్రజల ఖాతాలలో ఒక్క కుటు-ంబానికి 15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పాడు. అంతేకాకుండా నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆయన చెప్పిన ప్రకారం ఇప్పటివరకు 22 కోట్లు- ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని కానీ ఎక్కడ కూడా ప్రభుత్వ ఉద్యోగాల కేంద్రం నోటిఫికేషన్లో ఒక్కటి కూడా పడలేదు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఆరు గ్యారెంటీ- ల పేరుతోటి హామీలు ఇవ్వడం జరిగింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలోవిఫలం మయ్యాడు. ఇప్పటి-కై-నా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2000 పెన్షన్ను 4000 రూపాయలు పెంచుతానని పెంచలేదు. కొత్తరేషన్ కార్డు ఇస్తానని అవి కూడా ఇవ్వలేదు. మహిళలకు 2500 రూపాయలు చొప్పున నెలకు ఇస్తానని చెప్పడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, ఐదు లక్షల రూపాయల లోను, ఇళ్ల స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పడం జరిగింది. ఇలాంటి ముఖ్యమైన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను అమలు చేసే వరకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, ఎంఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడ పట్ల సుదర్శన్, పార్టీ ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు. ఖమ్మం అర్బన్ కార్యదర్శి బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆనన్ ఎడ్యుకేషన్ ( గతంలో ఎస్ డి ఎల్ సి ఈ ) లో 2025-2026 డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు- స్థానిక కాకతీయ యూనివర్సిటీ- పీజీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి గోపి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎ, బీకాం జనరల్, కంప్యూటర్స్, బి బి ఏ బి ఎస్ సి మ్యాథ్స్, లైబ్రరీ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పీజీ కోర్సుల్లో ఎంఏ తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సంస్కృతం, ఎకనామిక్స్, సోషియాలజీ, హిస్టరీ, రూరల్ డెవలప్మెంట్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, సోషల్ వర్క్, ఎం కామ్, ఎమ్మెస్సీ మాథ్స్, సైకాలజీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎంసీఏ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ తోపాటు-, డిప్లమా, సర్టిఫికెట్, ఓరియంటేషన్ మొత్తం 43 రకాల కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 15వ తేదీ వరకు స్థానిక పిజి కళాశాల అధ్యయన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు అధ్యయన కేంద్రం కేంద్రంలో కానీ సెల్ నెంబర్ 8008811998 ను, కేయూ దూరవిద్య వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఎస్ డి ఎల్ సి ఈ. కేయూ. కో. ఇన్ ను సంప్రదించాలని పేర్కొన్నారు. యు జి సి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డు, ఆనన్ డిస్టెన్స్ లెర్నింగ్ సంస్థల నిబంధనలు, చట్టం మేరకు తరగతులు ఉంటాయని తెలిపారు.




## ఓ.డి సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు**







**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని ఎస్.టీ-.ఎఫ్ కార్యాలయం నందు సంఘం జిల్లా అధ్యక్షుడు గండు యాదగిరి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్. టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు మాట్లాడుతూ ఇటీ-వల రాష్ట్రప్రభుత్వం ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఓ.డి సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసం కృషి చేయడంలో ఈ ఓ.డి సౌకర్యం సంఘానికి వెన్నుదన్నుగా నిలుస్తుందని అన్నారు. ఏ సమస్యనైనా ప్రభుత్వానికి నేరుగా ప్రాతినిధ్యం చేసి పరిష్కరించగల సత్తా ఉన్న ఏ-కై-క సంఘం ఎస్.టి.ఎఫ్ మాత్రమే అని ధీమా వ్యక్తం చేశారు.
ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యను అందించటం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్స్, రాష్ట్రవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలతో సకల సౌకర్యాలతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటు-గా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ స్థాపించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమే కాకుండా దేశానికే ఆదర్శం అన్నారు. ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా గొప్ప విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో ఎస్.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్సూర్ జిల్లా బాధ్యులు కరీముల్లా, పాశం శ్రీనివాసరావు, సుధాకర్ రెడ్డి, నరసింహారావు, అచ్యుత రావు, డి.ఆర్.కే రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం

**- ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ**



**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రేవతి సెంటర్ చెందిన యువతకు అవగాహన కార్యక్రమం స్థానిక కవిత డిగ్రీ కాలేజ్‌లో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు-.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టు-కునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఇప్పటికే పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు- తెలిపారు.
మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటు-ందన్నారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారిని ఆ మహమ్మారి వ్యవసనాల నుండి బయట పడేసేందుకు డి ఎడిక్షన్ కేంద్రాలు కూడా నిర్వహించబడుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసిన-ట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు.

## నీట్ ఆలిండియా ర్యాంకర్లకు సన్మానించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
నీట్ ఫలితాలలో నాన్-కార్పోరేట్ వ్యవస్థలో స్టేట్ ఫస్ట్ సాధించి 626 మార్కులతో టాపర్‌గా నిలిచిన తూము. వెన్నెలను , నీట్ స్టేట్ 4వ ర్యాంకర్, ఎఫ్సెట్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ రిషిక శర్మ లను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మట్లాడుతూ ఇలాంటి టాపర్స్ తెలంగాణలో మన ఖమ్మం నుండి ప్రొడ్యూస్ చేయడం అనేది గర్వకారణం అని, అంతేకాకుండా ప్రతి సంవత్సరం 100 మందికి పైగా మెడికల్ సీట్లు- సాధిస్తున్న డాక్టర్స్ మెడికల్ అకాడమీ కార్పొరేట్ కు ధీటు-గా ఫలితాలను సాధిస్తూ మన ఖమ్మం మే తెలంగాణకి మణిహారంగా వెలుగుతుందని డాక్టర్స్ మెడికల్ అకాడమీ యాజమాన్యం రాయల సతీష్ బాబు, ఈగా భరణి కుమార్ లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఈ అభినందన సభలో డిఎంఏ డైరెక్టర్లు రాయల సతీష్ బాబు, ఈగా భరణి కుమార్, డిఎంఏ అధ్యాపకులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కార్మిక వర్గ ఐక్యతా పోరాటమే.. ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ విధానం

## సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్




**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
ఆర్టీసీ కార్మికుల ఐక్యతకు వారధిగా పోరాటాల సారథిగా, కార్మిక వర్గ ఐక్యత పోరాటం నినాదమే ఎస్ డబ్ల్యూ ఎఫ్ విధానమని, కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని, ఆర్టీసీ కార్మిక వర్గానికి నష్టం కలిగించే ప్రభుత్వ యాజమాన్య విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడే సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ మాత్రమేనని భారత కార్మిక సంఘాల కేంద్రం (సిఐటియు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్,యర్రా శ్రీకాంత్ ప్రాంగణం (ఐఎంఏ హాల్)లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాలుగవ రాష్ట్ర మహాసభల రెండో రోజు పాలడుగు భాస్కర్ ప్రధాన వక్తగా పాల్గొన్నారు.ఆర్టీసీలో సుదీర్ఘకాలం సాగిన 55 రోజుల సమ్మెలో ఆర్టీసీ ఉద్యమానికి సిఐటియు అండగా నిలిచిందన్నారు. ఆర్టీసీని పరిరక్షించే సాధనం ఐక్యతా పోరాటమే అని ఆ నినాదం మనదే అని ఇప్పుడు అందరి నోటా ఐక్యపోరాటాల వర్ధిల్లాలి అనే నినాదం వస్తుందని పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికులు అనుభవిస్తున్న కష్టాలు,ఆర్టీసీ ప్రైవేటీ–కరణ, కాంట్రాక్టీకరణ,ఔట్సోర్సింగ్ విధానాలు,ఎలక్ట్రికల్ బస్సులు,పెరిగిన పనిభారాలు అన్నీ కూడా ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల ఫలితమే అన్నారు.కార్మికుల సంక్షేమంగానీ,వేతనాల గురించి గానీ, పని గంటల గురించి గానీ ప్రభుత్వాలు, యాజమాన్యాలు ఆలోచించడం లేదన్నారు.కార్మిక సంఘాలు లేని ప్రపంచం,కార్మిక సంఘాలు లేని భారతదేశం కోసం ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయన్నారు.స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ పాలకులనే ఎదిరించి పోరాడిన కార్మిక వర్గం భారతదేశంలో ఉందని ఆస్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికవర్గం చేస్తున్న సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మిక వర్గం సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ఉమెన్ కోఆర్డినేషన్ కమిటీ– కన్వీనర్ ఎస్వీ రమ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళల సౌకర్యాల గురించి మహిళా హక్కుల గురించి చర్చించాలని శ్రామిక మహిళలకు అండగా నిలవాలని మహిళలు పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు.రెండు రోజులపాటు– జరిగిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలో ఏఐఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జాతీయ కార్యదర్శి అర్ముగనాయర్ ఆంధ్రప్రదేశ్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ కోశాధికారి దివాకర్ సౌహార్ధ సందేశం ఇచ్చారు.



ఆర్టీసీ కార్మికులపై పెంచిన పనిభారాలు తగ్గించాలని,రి–టైర్ అయిన కార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని,మహిళా ఉద్యోగులకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని,మహాలక్ష్మి స్కీం నేపథ్యంలో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని,ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ విధానాలకు స్వస్తిపలికి రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలు చేపట్టాలని,ప్రయాణికుల రద్దీ కనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని,రి–టైర్డ్ ఉద్యోగులకు ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ప్రయాణించే విధంగా సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి బస్సు పాసులు మంజూరు చేయాలని, తదితర 12 తీర్మానాలను మహాసభలో చర్చించి పలు సవరణలతో ఏకగ్రీవంగా ఆమోదించారు. నూతన రాష్ట్ర కమిటీ– ఏకగ్రీవంగా ఎన్నికతో ముగిసిన ఈ మహాసభలో రాష్ట్రంలోని వివిధ డిపోలకు చెందిన 183 మంది ప్రతినిధులు హాజరై కార్యదర్శి నివేదిక తీర్మానాలపై విస్తృతంగా చర్చల్లో పాల్గొన్నారు.భవిష్యత్తు పోరాటాలకు సంబంధించి పలు తీర్మానాలను ఆమోదించారు.మహాసభల జయప్రదం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ఆహ్వాన సంఘం తరఫున కళ్యాణ వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.మహాసభల్లో తమ గళం ద్వారా పాటలతో అలరించిన ప్రజానాట్యమండలి సదానందం బృందానికి ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,ఏఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం జిల్లా నాయకత్వానికి ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ రాష్ట్ర డిప్యూటీ–జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,ఆర్టీసీ శ్రామిక మహిళ కమిటీ– రాష్ట్ర నాయకులు జిల్లా పద్మావతి,ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు,గుగ్గిళ్ళ రోశయ్య, పగిళ్లపల్లి నరసింహారావు,గడ్డం వెంకటయ్యవీ.రమేష్, బుగ్గవీటి లింగమూర్తి,భాగ్యలక్ష్మి,మల్లికాంబ,పద్మ, విజయలక్ష్మి,సరితసీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న పివైఎల్ ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

## పివైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాటోత్ ప్రేమ్‌సింగ్, ఎన్‌వి రాకేష్..

**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
యువత ఎదుర్కొంటు–న్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం నిరుద్యోగుల జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్నది ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) అని, తన జిల్లా స్థాయి జనరల్ కౌన్సిల్‌లను ఈ నెల 28న ఖమ్మం నగరంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాటోత్ ప్రేమ్‌సింగ్, ఎన్‌వి రాకేష్‌లు తెలిపారు.
ఆదివారం స్థానిక రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు– చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ పదేళ్ల పాటు– తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ తెలంగాణ ప్రజలకు యువకులకు విద్యార్థులకు మౌలిక సమస్యలు పరిష్కారం చూపడంలో విఫలం చెందిందని అందువలనే గడిచిన ఎన్నికలలో కేసీఆర్‌కు తెలంగాణ ప్రజల యువకులు బుద్ధి చెప్పారని వారు అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలతో కాలం గడపకుండా ఇచ్చిన హామీలను అమలకు పూనుకోవాలని అన్నారు. గత పది సంవత్సరాల నుండి నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ,నిరుద్యోగ భృతి లేక దిక్కుతోచని పరిస్థితిలలో కాయకష్టం చేస్తూ జీవిస్తున్నారని, పని చేద్దామన్నా పని దొరకక నానా అవస్థలు పడుతున్నారని, ఎంతోమంది యువతి, యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయి యువత బతకలేని పరిస్థితిలో కొట్టు–మిట్టాడుతున్నారని అన్నారు. యువత ఉద్యోగ ఉపాధి లేక ఈజీ మనీకీ అలవాటు– పడి బెట్టింగ్ యాప్స్‌కు బానిసవుతున్నారని బెట్టింగ్స్, డ్రగ్స్, గంజాయి వల్ల యువత జీవితాన్ని నాశనం చేసుకుంటు–న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటి–కై–నా స్పందించి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టు–కుని, వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగ భృతి 6 వేల రూపాయలు ఇవ్వాలని వారు




డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో యువకులు ఎదుర్కొంటు–న్న ప్రధాన సమస్యలైనా నిరుద్యోగం, యువతను పక్కదారు పట్టిస్తున్న బెట్టింగ్ డ్రగ్స్ గంజాయి సమస్యపై పోరాడుతున్న ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జూన్ 28న రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో జరుగుతున్నాయని ఈ జనరల్ కౌన్సిలర్‌కు యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర నాయకులు జె.భరత్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఇస్లావత్ రమేష్, సిహెచ్ ధరణి, నగర అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, మక్కా రవీందర్, నాయకులు డి. చందు, శివలాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ

## – సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ రూపొందించనున్నట్లు– సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. పాలక వర్గాలు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. ఖమ్మం త్రీటౌన్ ఏరియా ఆరవ మహాసభ ఆదివారం జెట్టి రంగారావు ప్రాంగణం (గోల్డ్ కాంప్లెక్స్ గాంధీచౌక్)లో భూక్యా రవీందర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సురేష్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పట్టణీకరణ పెరిగిందని ముఖ్యంగా ఖమ్మం నగర జనాభా గణనీయంగా పెరిగి ఐదు లక్షలకు చేరుకుందన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగడం లేదన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు జీవనోపాధ కోసం ఖమ్మం నగరానికి వలస వచ్చారని వలస వచ్చిన వారికి ఉపాధి కల్పనలో సైతం ప్రభుత్వం వైఫల్యం చెందిందని సురేష్ తెలిపారు. పట్టణ పేదలకు సైతం జాతీయ ఉపాధి హామీ –పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నివాస స్థలాలు ఉండి ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇంటి –పథకానికి లబ్దిదారులుగా ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. చాలా కాలంగా పట్టణంలో నివాస –స్థలాల పంపిణీ జరగలేదని నివాస స్థలం లేని పేదలందరికీ నివాస స్థలాలను తక్షణం పంపిణీ చేయాలని కార్పోరేషన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను పేదలకు నివాస స్థలాలుగా పంపిణీ చేయాలని సురేష్ ప్రభుత్వాన్ని –డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఈ ఏడాది శత ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటు–ందని ఈ దేశంలో కార్మికులు, పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన ఏ–కై–క పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంటోనూ ఆ తర్వాత మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలోనూ సిపిఐ వీరోచిత పాత్ర పోషించిందన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన సిపిఐ శత సంవత్సర ముగింపు కార్యక్రమాన్ని డిసెంబర్ 26న ఖమ్మంలో జరుపుకోనుందన్నారు. ఈ సందర్భంగా 20 దేశాల ప్రతినిధులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఐదు లక్షల మందితో భారీ బహిరంగ




సభ నిర్వహించనున్నట్లు– ఆయన తెలిపారు. –మహాసభల్లో ప్రజా సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి పోరాట కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు– ఆయన తెలిపారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, మిడికంటి చిన్నవెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బోజడ్ల సూర్యం, త్రీటౌన్ కార్యదర్శి నూనె శశిధర్, వరదా –నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఇన్ ఫార్మర్ల నేపంతో ఇద్దరిని హత్య చేసిన మావోయిస్టులు

- బీజాపూర్ జిల్లా పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన...
- మృతుల్లో ఒక వ్యక్తి లొంగిపోయిన మాజీ మావోయిస్టు సభ్యుడు...

**చర్ల, జూన్ 22, (అక్షరం న్యూస్):**
పోలీస్ ఇన్ ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు ఇద్దరినీ హత్య చేసిన సంఘటన చత్తీస్ ఘడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి బీజాపూర్ జిల్లా, పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని యాంపురం, సాండ్ర బోర్ గ్రామాలకు చెందిన సున్నం సమ్మయ్య, వెకో దేవా అనే ఇద్దరు వ్యక్తులను శనివారం అర్ధరాత్రి మావోయిస్టులు పోలీస్ ఇన్ ఫార్మర్ల నెపంతో హత్య చేశారు.మావోయిస్టులు హత్య చేసిన మృతుల్లో సున్నం సమ్మయ్య ఈ సంవత్సరం ప్రారంభం జనవరిలో పోలీసుల ఎదుట లొంగిపోయాడు.ఇతను గతంలో మావోయిస్టులో చురు–కై–న పాత్ర వహిస్తూ, ఆర్.పి.సి సభ్యుడిగా పనిచేసేవాడు.యాంపురం సాండ్రబోరు గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులను మావోయిస్టులు హత్య చేశారని గ్రామస్తుల అందించిన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనను ధ్రువీకరించి విచారణ కొనసాగిస్తున్నారు.గత కొంతకాలంగా చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ పేరుతో నక్సల్స్ నిర్మూలన లక్ష్యంగా ముందుకు వెళ్తున్న భద్రతా బలగాలు పలుచోట్ల పోలీస్ బేస్ క్యాంపులు ఏర్పాటు– చేస్తూ అనేక ఎన్ కౌంటర్లలో మావోయిస్టులను వందలాది సంఖ్యలో మట్టు–పెట్టాయి.దీంతోపాటు– ఇటీ–వల జరిగిన పలు ఎన్ కౌంటర్లలో ముఖ్య నాయకులు కేంద్ర కమిటీ– సభ్యులు హతమైన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో మావోయిస్టులు పలు దుశ్చర్యకర చర్యలకు పాల్పడే అవకాశం ఉందని నిఘవర్గాలు ప్రభుత్వానికి సమాచారం అందించాయి. నిఘా వర్గాలు ఊహించినట్టు–గానే ఏజెన్సీ ప్రాంత గ్రామాలలో యువకులను పోలీసు ఇన్ ఫార్మర్లుగా ముద్ర వేసి మావోయిస్టులు ఘాతకాలకు పాల్పడుతున్నారు.దీంతో చత్తీస్ ఘడ్ దండకారణ్యంలోని పలు గ్రామాలలో భయానక వాతావరణంలో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టు–కుని బతుకుతున్నారు.





# రైతుల ఖాతాల్లో రూ. 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ..

## – జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 3 లక్షల 26 వేల 349 మంది రైతులకు 373 కోట్ల 82 లక్షల 71 వేల 666 రూపాయలను రైతు భరోసా వానాకాలం–2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు– వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలి

- ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం – అవగాహన ర్యాలీ
- త్రీ టౌన్ ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు




**ఖమ్మం, జూన్ 22 (అక్షరం న్యూస్):**
మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఖమ్మం త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాష్‌నగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ...మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటు–ంబం, సమాజం, దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.

# పెద్దమ్మతల్లిని ద ర్శించుకున్న భక్తులు



**పాల్వంచ, జూన్ 22 (అక్షరం న్యూస్):**
శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మ గుడి)లో కొలువైన అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం కావడంతో ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. తమను చల్లంగా చూడాలంటూ అమ్మవారిని వేడుకుని బోనాలు సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరి ంచారు. దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఆదేశాల మేరకు పాలక మండలి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావులను భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# 4025కేజీల నల్లబెల్లం, 20కేజీల పటిక పట్టివేత



**పాల్వంచ, జూన్ 22 (అక్షరం న్యూస్):**
ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ డీసీ జీ. జనార్ధన్‌రెడ్డి, ఏసీ జీ. గణ?ష్, ఏఈఎస్ కే. తిరుపతి ఆదేశాల మేరకు పాల్వంచ పట్టణం దమ్మపేట సెంటర్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో బొలెరో పికప్ వాహనంలో 4025కేజీల నల్లబెల్లం, 20కేజీల పటిక, పది లీటర్ల నాటు సారా, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులన అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఎస్‌హెచ్‌వో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ తనిఖీలలో ఎస్సై సీహెచ్. శ్రీహరి రావు, హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ వెంకట్, హరీశ్, వీరబాబు పాల్గొన్నారు. మత్తు పదార్థాల రవాణా, వినియోగం గురించి ఏదైనా సమాచారం తెలిసినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు డయల్ చేసి తెలియజేయాలని కోరారు.

# యువతలో స్వయం ఉపాధిని పెంచాలి: డీఎస్పీ రెహమాన్

**చుంచుపల్లి, జూన్ 22 (అక్షరం న్యూస్):**
యువతలో స్వయం ఉపాధిని పెంచే దిశగా నిరంతరం ప్రోత్సహించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు– చేసిన ఆశ్రిన్ బోటిక్ మగ్గం వర్క్స్‌ను ఆదివారం డీఎస్పీ రెహమాన్, జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం యువతలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వాలు ప్రోత్సహించాలని తెలిపారు. వ్యాపారం దినదిన ప్రవర్ధమానమై నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు ఆసియా, శ్రీహరిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని లెనినా, జర్నలిస్టు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, మాజీ ఎంపీటీ–సీ పూణం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు యాకూబ్ పాష, షహనాజ్ పాల్గొన్నారు.



# సామాజిక విలువలు దిగజారుతున్నాయి

## దోపిడీ వ్యవస్థకు ప్రజలు అలవాటవుతున్నారు.

**అక్షరం ప్రతినిధి. జూన్ 22. (మహమ్మద్ యూసుఫ్ అలీ )**

అవినీతి సమాజంలో ఎంత లోతు గా వేళ్లూనుకుని రాజ్యామెలుతుందో. ఈ మద్య కాలం లో అవినీతి నిరోధక శాఖకు దొరికిన కొన్ని ఆణిముత్యాల ఆస్తుల వివరాలే ప్రత్యక్ష సాక్ష్యామిస్తున్నాయి. చిరు ఉద్యోగులు సైతం వందల కోట్లకు అధిపతులు గా ఎదగడం వ్యవస్థ లోని లొసుగులను చూపిస్తున్నాయి. స్వార్ధ ప్రయోజనాల కోసం,ప్రతి చెడు పనిలో మంచి ఉందనే నమ్మకం సమాజం లోకి మెల్లి మెల్లి గా చొప్పించ బడుతుంది. ఫలితంగా ప్రజలు దోపిడికు అలవాటై పోయారు. పైసా లేనిది పని కాదనే సత్యాన్ని జీవితం లో ఓ భాగంగా చేసుకున్నారు. ఏ చిన్న పనైనా, పెద్ద పనైనా అధికారులైన, నాయకులైన సమర్పణ సమీర్పించుకోవాల్సిందేనని ఫిక్స్ అయిపోయారు. వాస్తవానికి అలా అలవాటయ్యేలా పరిస్తితులు శ్రుస్టించబడ్డాయి. సమాజం లో పరపతి, పదవి లేకపోతే పచ్చి నిజం కూడా పచ్చి అబద్ధంగా చిత్రీకరించ బడుతుందనే విధంగా వ్యవస్థల పని తీరు. దీనికి తోడు ఈ వ్యవస్థలకు రాజకీయ అండ ఉండడంతో నిజం న్యాయం అనే పదాల పై నమ్మకం మెల్లి మెల్లి గా తగ్గుతుంది. మెజారిటీ ప్రజలకు ధర్మ బద్దమైన పరిష్కార విధానం అనే వాక్యాల పై నమ్మకం సన్నగిల్లితుంది. సంస్థల్లో అవినీతిమయం. ఏ కార్యాలమైన లంచాల విధానం లేకుండా సాగే పరిస్తితులు లేవు. మినుకు మినుకు మనే వెలుతురు లా అక్కడక్కడ ఆరా కోరా అధికారులు అవినీతి రహిత కార్యాలయాల కోసం ప్రయత్నాలు చేసినా అంతగా సఫలం కాలేక పోతున్నారు, రాజకీయ ప్రోద్భలం ఉపయోగించి అలాంటి అధికారులను బదిలీ చేయిస్తున్నా విషయాలు వెలుగు లోకి వచ్చాయి కూడ. అధికారం తోముడిపడి పదాధికారులు చెప్పు చేతుల్లో వ్యవస్థలు కీలు బొమ్మలై చంప బడుతున్నాయి. రాజకీయ దోపిడి ట్రెండ్ మారి విధానం లో మార్పులు వచ్చాయి. ప్రజలను దోపిడీలో భాగస్వాములను చేసి, దోచుకోవడం లాంటి కొత్త ఆవిష్కరణ తో, అవినీతి , హుందాగా దర్జాగా వర్ధిల్లుతుంది, చేసే




అవినీతి ను అభివృద్ధి గా, చూపించుకోవాడానికి సవాలక్ష దారులున్నాయి. ముఖ్యంగా నమ్మే జనాలున్నారు, రాజకీయం పేరిట దోచుకోవడం అంటే ఎవరికి కూడా ఆశ్చర్యం వెయ్యదు, ఎందుకంటే ప్రజలు ఈ పద్దతికి అలవాటు పడి పోయారు. జనాల్ని తమ తో కట్టి పెట్టుకునేందుకు కొన్ని పద్ధతులు అవలంబిస్తున్నారు. అందులో ముఖ్యమైనవి పధకాలు. వాస్తవంగా కొంత వరకు ఈ పధకాలు జనాలకు మేలు చేసేవి ఉన్నా అంతా కంటే ఎక్కువ ఓటు బ్యాంక్ రూపం లో పనికొస్తున్నాయి. రక రకాల పధకాలతో, ప్రతి పది మంది లో ఏడుగురు లబ్ధి దారులైన తర్వాత జనల్లో ఏది నిజం, ఏది అబద్ధం అనే ఆలోచన నే రాధు. ఇంకా జనం లో పట్టు కోసం కుల పరంగా లెక్కలు చూసుకుని ఆయా కుల సంఘ నాయకులకో పదవి, కాస్త పరపతి కల్పిస్తే వారందరూ గుప్పిట్లో ఉంటారు. తద్వారా గ్రామ గ్రామం వరకు రాజకీయ పట్టు నిలుపుకోవచ్చు. మన సమాజం లో జరుగుతుంది ఇదే.ఈ మధ్య కొన్ని మద్యమాలు కూడా వీటికి తొడయ్యాయి. ఏదో ఓ విషయం పై చర్చ, ఆ చర్చ తో ఓ కొత్త వివాదని తెర లేపి, జనాల్ని రెండు మూడు భాగాలుగా విడదీసి, పాలకుల పని తీరును ప్రశ్నించే సమయం లేకుండా జనాల్ని మరో వైపు మళ్లించడం లో టి. వి. చానెళ్లు తమ వంతు పాత్ర పోషిస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు, బదులుగా ప్రకటన లతో చానెళ్లు లబ్ధి పొందడం, ఇలా ఒకదానితో మరొకటి ముడిపడి అవినీతి రాజ్య మేలుతుంది. సమాజంలో మార్పు కోరుకునేవారు లక్షల్లో వున్నారు కానీ వర్తమాన సమాజానికి అన్వయించ దగిన సరికొత్త రాజకీయ సిద్ధాంతం వారి వద్ద లేదు. అబద్దపు హామీ లు ఇస్తున్న కిక్కు వాస్తవ చేధు నిజల్లో దొరకధు, అందుకే జనం ఎవరెక్కువ పధకాలు ప్రకటిస్తే వారి వెంట వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారు. జరుగుతున్నది తప్పని అక్కడక్కడ కొంతమంది



గొంతు చించుకుని అరుస్తున్నా వినేందుకు జనం సిద్ధంగా లేరు. సంస్కరణల కోసం సంఘర్షణ చేసిన వారెవరూ అంత సునాయాసంగా ప్రజల విశ్వాసాన్ని పొందలేకపోయారు. స్వయంగా మహాత్మా గాంధీ చేసిన స్వాతంత్ర్య పోరాట ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారున్నారు. దేశ స్వాతంత్ర్యం ప్రకటించ బడిన తర్వాత కూడా, బ్రిటిష్ కు మద్దతుగా ర్యాలీ లు నిర్వహించిన వారున్నారు. సమయం దాటిన తర్వాత పరిస్తితులకు తల వగ్గే జనాలు సమాజం లో ఎక్కువ. అందుకే కాబోలు, పెద్ద పెద్ద సంఘ సంస్కర్తలు సమాజం నుంచి తిరస్కరించ బడ్డ వారే ఎక్కువ. సామాజిక, రాజకీయ, సంస్కృతిక విలువల్ని కాపాడేందుకు సంఘ సంస్కర్తల కోసం వేచి చూడకుండా జనమే మేల్కొనాలి. గళం వినిపించాలి. పెద్ద పెద్ద ఉద్యమాలు చేయ లేక పోయినా వ్యక్తిగతంగా తన వంతు మార్పు కోసం యువత నడుం బిగించాలి. మేధావి వర్గం కూడ అవినీతి రహిత మానవీయ సమాజాన్ని నిర్మించడానికి అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పోయిన ఫోన్ రికవరి చేసిన బాధితులకు అప్పగించిన ఎస్ ఐ దీకొండ రమేశ్

**ఓదెల/ పెద్దపల్లి జూన్22 (అక్షరం న్యూస్)**



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న స్వామి అనే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఇమెయిల్ నెంబర్లను క్రైమ్ హెూటల్ ద్వారా కనిపెట్టి మొబైల్స్ లలో సిమ్ కార్డు వేసిన ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ను రికవరీ చేసి ఫోన్ పోడ. కొట్టుకున్న బాధితున్ని పోలీసు స్టేషన్ పిలిపించి. మొబైల్ అప్పగించిన ఎస్ ఐ ది కొండ రమేష్ ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూపోడ గొట్టుకున్న బాధితునికి అప్పగించడం జరిగింది.అట్టి మొబైల్ విలువ సుమారు రూ.18,000/- ఉండును.

ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు క్రైమ్ పోర్టల్ ద్వారా అట్టినెంబర్ ను డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని, ఎస్సై రమేష్ అన్నారు

## బెల్లంపల్లిలో పీజీ చదివే అద్భుత అవకాశం..

### స్థానిక ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కోర్సులు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి, జూన్ 22( అక్షరం న్యూస్)**

బెల్లంపల్లి పట్టణం మరియు పరిసర మండలాల డిగ్రీ పట్టభద్రుల 'పీజీ చదవాలి' అనే కలను సాకారం చేస్తూ స్థానికంగానే రెగ్యులర్ పీజీ చేసే అద్భుత అవకాశం ఈ ప్రాంతానికి దక్కింది. ఉన్నత విద్య అయిన పోస్ట్ గ్రాడ్యుయేషన్(పీజీ) లోని ఎం.కామ్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్ కోర్సులను కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అయిన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గత విద్యా సంవత్సరం 2024-25 నుంచి అందిస్తున్నారు. ఈ మేరకు ఇక్కడ పీజీ మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు 2025-26 ఈ కళాశాలలో పీజీ చదివేందుకు గాను దరఖాస్తు చేసుకునే సమయం వచ్చింది.

సిపి గెట్ ద్వారా ఆన్లైన్లో సీటు కేటాయింపు..ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరానికి గాను పీజీ కోర్సులలో ప్రవేశాలు కల్పించేందుకు గాను కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్-2025ను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 18వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు 500 రూపాయల అపరాధ రుసుముతో జూలై 24వ తేదీ వరకు 2000 రూపాయల అపరాధ రుసుముతో జులై 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది ఆయా సబ్జెక్టుల వారిగా ఆగస్టు మొదటి వారంలో ప్రవేశ పరీక్షలు ఉంటాయి. అందులో కనబరిచిన ప్రతిభ ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లు కేటాయిస్తారు.ఈ ప్రాంతం వారికి ఇక్కడే పీజీ చదువు.. .ఒకప్పుడు బెల్లంపల్లి పరిసర ప్రాంతంలో డిగ్రీ పూర్తి చేసిన వారు పీజీ చదవాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి ఉండేది. వరంగల్, హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్ లాంటి చోట్లకు వెళ్లి వ్యయ ప్రయాసలు పడేవారు. కానీ ఇప్పుడు కొంతమేరకు ఆ బాధలు తప్పాయి. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ చేసే అవకాశం కూడా గతేడాది నుంచి ప్రారంభం అయింది. బెల్లంపల్లి పట్టణం నుంచి నెన్నెలకు వెళ్లే మార్గంలో తాళ్లగురిజాలకు ముందుగా వచ్చే రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ఉన్న ఈ కళాశాలలో అనేక డిగ్రీ కోర్సులతో పాటు మూడు పీజీ కోర్సులు కూడా అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయ రెగ్యులర్ పీజీ కోర్సులను సద్వినియోగం చేసుకొని స్కాలర్షిప్లతో పాటు ఉచిత విద్యను అందిపుచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు తన ఫోన్ నెంబర్ 9959269975లో సంప్రదించాలని కోరారు.

## సిద్ధి వినాయక ఆలయం 8వ వార్షికోత్సవాలో ప్రత్యేక పూజలు...

### నిర్వహించి అన్నదాన కార్యక్రమం పాల్గొన్న..

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22/ వైరా (అక్షరంన్యూస్)**





వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు సత్రం బజార్లో ఉన్నటువంటి సిద్ధి వినాయక ఆలయం 8 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు హాజరై ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్న ప్రసాదాన్ని వచ్చినటువంటి భక్తులకు వడ్డించారు ఆలయ కమిటీ సభ్యులు కట్ల రంగారావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు. కట్ల రంగారావు భవిష్యత్తులో ఇలాంటి పదవులు ఎన్నో పొందాలని ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు రేచర్ల నాగేశ్వరావు ని కూడా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు షేక్ అన్వర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పుప్పాల అనంత రాములు మాదినేని ప్రసాద్ బుచ్చి రామారావు రంగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యతా దివస్‌గా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఐక్యతా దివస్ ను ఘనంగా జరుపుకున్నారు . తెలంగాణ ఉద్యమకారులంతా ఏకతాటి మీదకు వచ్చి అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్ సార్ ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర మరువలేనిదని , ఐదు దశాబ్దాల పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారని , తెలంగాణ కు మార్గదర్శకుడు జయశంకర్ అని పేర్కొన్నారు . ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తానన్న హామీలు 250 గజాల ఇంటి స్థలం , ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు , ప్రతి ఉద్యమకారులకు పింఛన్లు ఇవ్వాలని అలాగే ఉద్యమకారులు గుర్తింపు కార్డు , ఉచిత బస్సు సౌకర్యం , సంక్షేమ పథకాల్లో వాటా , ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో గోపగాని శంకర్ రావు , పగడాల నరేందర్ , గుంతేటి వీరభద్రం , లింగన బోయిన సతీష్ , నందిగామ జానీ , పెళ్ళూరి విజయకుమార్ , రెడ్డి బోయిన వరలక్ష్మి , జడల వెంకటేశ్వర్లు , సర్దార్ హుస్సేన్ ,



బురాన్ , ఆసిఫ్ , రవిచంద్ర చౌహాన్ , బాలిని భాస్కర్ రెడ్డి , కామన అనంతలక్ష్మి , అల్లిక సంతోష్ , ధనలక్ష్మి , యాక లక్ష్మి , మట్టే గురుమూర్తి , షేక్ నాగుల్ మీరా , బట్టు రాజేందర్ నాయక్ , మేరీ , పద్మ , భూక్యా శ్రీనివాస్ నాయక్ , బచ్చల పద్మాచారి , ప్రసాద్ , డేవిడ్ , దూపెల్లి శ్రీనివాస్ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడ లో మిర్చి మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి...

### తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ది 23 06 2025 ఉదయం 10 గంటలకు స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో కోల్డ్ స్టోర్ లో నిల్వచేసిన మిర్చి రైతుల సమస్యల పరిష్కారం కోసం తల్లాడ లో మిర్చి సబ్ మార్కెట్ సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణ కోసం సమావేశం జరుగుతుంది ఈ సమావేశానికి మిర్చి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరు అనంతరం సంబంధిత అధికారులకు వినతి పత్రం ఇవ్వాల్సి ఉంటుందితెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా సబ్ స్టేషన్ స్టేషన్, టౌన్ -1 ఫీడర్ లోమరమ్మతుల దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలో ఉదయం 09.00 నుండి 12.00వరకు, బ్రాహ్మణపల్లి, మధిర రోడ్డు , బోడెపుడి కాలనీ, రాజ్‌సేకర్ నగర్, ఎల్ఎస్ఎన్ నగర్, సిపిఎం కార్యాలయం మరియు మధు కాన్వెంట్‌దఅలాగే మధ్యాహ్నం 2.00 గం నుండి సాయంత్రం 5 గం వరకు వరకు వాసవి, సత్రామ్ బజార్, ఎంపీడీవో ఆఫీస్ ఏరియా, రేచర్ల బజార్ విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ అసిస్టెంట్ పచ్చిగళ్ల.సుందర్ తెలిపారు.కావున గృహ, వాణిజ్య , విద్యుత్ వినియోగదారులు, ప్రజలు రైతులు సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.

# అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ...



## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి..

### ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22( అక్షరంన్యూస్)**

ఏదులాపురం : అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏదులాపురం మునిసిపల్ పరిధిలో ఆదివారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఏదులాపురం మున్సిపల్ ప్రాంతం నాయుడుపేట జంక్షన్ వద్ద రూ. 4 కోట్ల రూపాయలతో ఖమ్మం – మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు, పెద్దతండ గ్రామంలో ఖమ్మం – సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ యోగానంద సాయి ఆశ్రమం చల్లపల్లి గార్డెన్ వరకు రూ. కోటి 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గుదిమల్ల వాటర్ ట్యాంక్ నుండి బోడగుట్ట డొంక వరకు రూ. కోటి 21 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... సంవత్సరంన్నర కాలంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేపట్టామని అన్నారు. అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత తాను తీసుకుంటున్నానని అన్నారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, ఇఇ వి. యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టో లో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలి

**– తెలంగాణ ఉద్యమకారులు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 22 అక్షరం న్యూస్:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మ్యానిఫెస్టో లో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలని రామగిరి మండల తెలంగాణ ఉద్యమకారుడు అన్నారు. ఆదివారం రామగిరి మండలం సెంటినది కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వము ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న 250 గజాల ఇంటి స్థలం అలాగే జార?ండ్ రాష్ట్రంలో వస్తున్నట్లు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని పేదలకు ఐదు లక్షలువడ్డీ లేని రుణం ఇస్తున్నట్టుగా తెలంగాణ ఉద్యమకారులకు 10 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, పెద్దపెల్లి జిల్లా ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, కమాన్పూర్ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి, తెలంగాణ ఉద్యమకారులు చందుపట్ల ప్రతాపరెడ్డి, బొంకూరి పోచం, నాగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి ఘన సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 22 అక్షరం న్యూస్:**

రామగిరి మండల పోలీస్ స్టేషన్లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ తాడవేనా శ్రీనివాస్ ని తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## మల్లన్న ఆలయానికి భారీగా భక్తులు



**ఓదెల/పెద్దపల్లి జూన్22(అక్షరం న్యూస్**

)పెద్దపల్లి జిల్లాలో నే అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రమైన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భారీగా భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం నుంచి దర్శనానికి బాలు తీరా మృగశిర కార్తీ వెళుతున్న సమయంలో వ్యవసాయ పనులు కుదురుతున్న సమయం ఆసనం అవడంతో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ముక్కులు చెల్లించుకున్న స్వామివారి దర్శనానికి క్యూలైన్లో నిలబడ్డారు స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రాంతాలు స్వీకరించి అదేవిధంగా స్వామివారికి పట్నాలు బోనాలు గండ దీపం పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట అన్న పూజలు నిర్వహించి స్వామివారి మొక్కలు చెల్లించుకున్నారు అదేవిధంగా మదనం పోచమ్మ బంగారు పోచమ్మ మొక్కులు కూడా చెల్లించుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఆలయ అధికారులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి డైరెక్టర్ ఆపరేషన్స్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 22 అక్షరం న్యూస్:**

నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు.వారు ఆదివారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ సంబధిత అధికారులతో సమీక్ష నిర్వహించి లాంగ్వాల్, సాల్వేజింగ్, గని డెవలపింగ్ పనుల పై చర్చించారు. వారు మట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు త్వరగా పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, సర్వే అధికారి నారాయణ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, జెంకో అధికారి నర్సింహరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి...

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్.**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22( అక్షరంన్యూస్)**

ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి. అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణా తరగతులు మూడో రోజు చౌడపు వెంకటేశ్వర్లు, సరస్వతి ఫంక్షన్ హాల్ లో జరిగాయి. ఈ క్లాసులకి ప్రిన్సిపాల్ గా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే మీరా వ్యవహరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చేముందు స్విసు బ్యాంకులో ఉన్న నల్ల డబ్బులు వెలికి తీసి ప్రజల ఖాతాలలో ఒక్క కుటుంబానికి 15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పాడు అంతేకాకుండా నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆయన చెప్పిన ప్రకారం ఇప్పటివరకు 22 కోట్లు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని కానీ ఎక్కడ కూడా ప్రభుత్వ ఉద్యోగాల కేంద్రం నోటిఫికేషన్లో ఒక్కటి కూడా పడలేదు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఆరు గ్యారెంటీ ల పేరుతోటి హామీలు ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలోవిఫలం మయ్యాడు. ఇప్పటికైనా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2000 పెన్షన్ను 4000 రూపాయలు పెంచుతానని పెంటలేదు. కొత్తరేషన్ కార్డు ఇస్తానని అవి కూడా ఇవ్వలేదు. మహిళలకు 2500 రూపాయలు చొప్పున నెలకు ఇస్తానని చెప్పడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, ఐదు లక్షల రూపాయల లోను, ఇళ్ల స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పడం జరిగింది. ఇలాంటి ముఖ్యమైన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను అమలు చేసే వరకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, ఎంఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడ పట్ల సుదర్శన్, పార్టీ ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు. ఖమ్మం అర్బన్ కార్యదర్శి బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)**

రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 3 లక్షల 26 వేల 349 మంది రైతులకు 373 కోట్ల 82 లక్షల 71 వేల 666 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఇసుక తరలింపుకు అందరూ సహకరించాలి

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు**



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 22:**

ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇసుక తరలించేందుకు అందరూ సహకరించాలని జిల్లా గ్రం థాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్, మాదారం, లక్ష్మీతండా, దాసన్నగూడెం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల కోసం ట్రాక్టర్లలో ఇసుక తరలించేందుకు మాదారానికి చెందిన అరూరి ఎల్లయ్య వ్యవసాయ భూమి అడ్డుగా ఉంది. ఈ విషయంపై సంబంధిత రైతు వ్యవసాయ భూమి గుండా ఇసుక తరలించేటట్లు ఆదివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, రైత ఎల్లయ్యతో మాట్లాడి ఒప్పించారు. అనంతరం ట్రాక్టర్ యాజమానులను పిలిపించి రైతు వ్యవసాయ భూమికి ఎలాంటి నష్టంవాటిల్లకుండా ఇసుక తరలించాలని సూచించారు. దీంతో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తరలింపు సమస్య పరిష్కారం కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను పరిష్కరించిన నాయకులకు ఇందిరమ్మ లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తో పాటు రైతులు పాల్గొన్నారు

## జూన్ 28న ఖమ్మంలో జరుగు పి వై ఎల్ ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి..

**పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్,ఎన్ వి రాకేష్..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)**



యువత ఎదుర్కొంటున్న సమస్య ప్రధానంగా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం నిరుద్యోగుల జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ గంజాయి బెట్టింగ్ వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్నది ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ అని, తన జిల్లా స్థాయి జనరల్ కౌన్సిల్ లను జూన్ 28న ఖమ్మం నగరంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్ ఎన్ వి రాకేష్ లు తెలిపారు.

ఆదివారం స్థానిక రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ తెలంగాణ ప్రజలకు యువకులకు విద్యార్థులకు మౌలిక సమస్యలు పరిష్కారం చూపడంలో విఫలం చెందిందని అందువలనే గడిచిన ఎన్నికలలో కెసిఆర్ కు తెలంగాణ ప్రజల యువకులు బుద్ధి చెప్పారని వారు అన్నారు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో కాలం గడపకుండా ఇచ్చిన హామీలను అమలకు పూనుకోవాలని అన్నారు గత పది సంవత్సరాల నుండి నిరుద్యోగులు ఉద్యోగాలు రాక నిరుద్యోగ భృతి లేక దిక్కుతోచని పరిస్థితిలలో కాయ కష్టం చేస్తూ జీవిస్తున్నారని,పని చేద్దామన్న పని దొరకక నానా అవస్థలు పడుతున్నారని, ఎంతోమంది యువతి యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయి యువత బతకలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు యువత ఉద్యోగ ఉపాధి లేక ఈజీ మనీకీ అలవాటు పడి బెట్టింగ్ యాప్స్ కు బానిసవుతున్నారని బెట్టింగ్ల డ్రగ్స్ గంజాయి వల్ల యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ భృతి 6000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ నేపథ్యంలో యువకులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైనా నిరుద్యోగం మరియు యువతను పక్కదారు పట్టిస్తున్న బెట్టింగ్ డ్రగ్స్ గంజాయి సమస్యపై పోరాడుతున్న ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ ను జూన్ 28న రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో జరుగుతున్నాయని ఈ జనరల్ కౌన్సిలర్ కు యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర నాయకులు జె.భరత్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఇస్లావత్ రమేష్ సిహెచ్ ధరణి నగర అధ్యక్ష కార్యదర్శులు అశోక్ మక్కా రవీందర్ నాయకులు డి చందు శివలాల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం




పెద్దపల్లి టౌన్ జూన్ 22 అక్షరం న్యూస్

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ మరియు, విద్య, ఇందిరమ్మ గృహాల మీద ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆదివారం రోజున జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మరియు ఐటీ %ం% పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి చెందిన శాసనసభ్యులు మరియు కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి దుర్గారావు కి ఘన నివాళులు అర్పించిన... టీజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: గంగారం గ్రామం లో ఇటీవల మరణించిన తిరుపతి దుర్గారావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టీజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



## నన్నక నీలమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి, ఘన నివాళులు అర్పించిన... – టీజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి : గంగారం గ్రామానికి ఆర్టీసీ డిఎం నన్నక చంద్రరావు, నన్నక శ్రీనివాసరావు మాతృమూర్తి నన్నక నీలమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు . టీజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# ఇజ్రాయెల్‌పై అణుదాడి హామీ ఇవ్వలేదు..

## ఇరాన్ ప్రకటనను ఖండించిన పాకిస్థాన్

ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే.. పాకిస్థాన్ రంగంలోకి దిగి దానిపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని వ్యాఖ్యానించారు. రెజాయి వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ తాజాగా స్పందించింది. రెజాయి వ్యాఖ్యలను పాక్ కొట్టిపారేసింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టతనిచ్చారు. అణు దాడికి సంబంధించి ఇరాన్‌కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో ఇరాన్‌కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.'ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌కు మా మద్దతు తెలిపాం. అణుదాడి హామీ ఇవ్వలేదు. అణు ఆయుధాలను కేవలం మా ప్రజలు, మా దేశ రక్షణ కోసం మాత్రమే ఉపయోగిస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విస్తృత ప్రాంతీయ సంఘర్షణను మరింత పెంచుతుందని వ్యాఖ్యానించారు.ఇరాన్ ప్రభుత్వం ఆధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. టర్కీ సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు



ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు. కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకున్నాయి. ఈ జాబితాలో ఇప్పటికే అమెరికా, రష్యా, ఫ్రాన్స్, భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

## దేశవ్యాప్తంగా జియో నెట్‌వర్క్ డౌన్.. యూజర్ల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు




దేశవ్యాప్తంగా జియో నెట్‌వర్క్ డౌన్ అయ్యింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా మొబైల్ ఇంటర్నెట్, ఫోన్ కాల్ , జియోఫైబర్ సర్వీసులలో సమస్యలు తలెత్తాయి. దాంతో యూజర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యపై యూజర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం 1.45 గంటలకు కేవలం 400 ఫిర్యాదులు అందగా.. ఆ తర్వాత గంటసేపట్లో అంటే 2.45 కల్లా ఫిర్యాదుల సంఖ్య 12 వేలు దాటింది.నెట్‌వర్క్ ఔటేజ్ ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్ డౌన్ డిటెక్టర్ ప్రకారం.. 56 శాతం మంది జియో యూజర్స్ మొబైల్ ఇంటర్నెట్ సమస్యను, 32 శాతం మంది ఫోన్ కాల్స్ సమస్యను, 12 శాతం మంది జియోఫైబర్ నెట్‌వర్క్ సమస్యను ఎదుర్కొన్నారు. ఈ సమస్యలపై ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కేరళ, హైదరాబాద్‌ల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ఈ ఔటేజ్‌కు కారణం ఏంటనే దానిపై జియో అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

# జనగణనకు గెజిట్ విడుదల చేసిన కేంద్రం



ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 16 ఏండ్ల తర్వాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ (%+ఒ%వ వీ%ఱఱటబఱష%ఱశీఅ%) సోమవారం విడుదలైంది. కేంద్ర హోం శాఖ ఈ గెజిట్‌ను విడుదల చేసింది. రెండు దశల్లో జరుగనున్న ఈ ప్రక్రియ మొత్తంగా 16వదికాగా, స్వాతంత్య్రానంతరం చేపట్టబోయే 8వ జన గణన. 2027 మార్చి 1వ తేదీ నాటికి ఇది పూర్తి కానుంది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లడ్డాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026, అక్టోబర్ 1 నుంచి, రెండో దశలో భాగంగా 2027, మార్చి 1 నుంచి దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో జన గణనను చేపట్టనున్నట్టు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించింది. ఈ సారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగనుందని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టల్స్, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. సమాచార సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్లు వివరించింది.16 ఏండ్ల తర్వా..దేశంలో జనగణనను పదేండ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. రెండు విడతల్లో ఈ ప్రక్రియ జరిగింది. వాస్తవానికి 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే, కొవిడ్ కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. అయితే, ఇప్పుడు 16 ఏండ్ల తర్వాత తొలిసారిగా జనాభా గణనను నిర్వహించనున్నారు. దీంతోపాటు తొలిసారిగా కులగణనను కూడా చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణనను కూడా చేపట్టనున్నట్టు గత నెలలో కేంద్రం వెల్లడించడం తెలిసిందే. కాగా జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి ఇప్పటికే 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అందులో ఓ కొత్త ప్రశ్న కూడా ఉంది. అదే ఈ జనగణన ప్రత్యేకత.దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా 1931 నుంచి ఒకే విధమైన ప్రశ్నలే అడుగుతూ వస్తున్నారు. అయితే 1951 నుంచి ఇప్పటి వరకు అడగని ఒక ప్రశ్న ఈసారి జనగణనలో అడుగుతారు. అదే మీ కులం ఏంటి? అని. ఇందులో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల గురించి సమాచారం ఇంతకు ముందే ఉంది. అయితే ఈసారి జనగణనలో ప్రతి ఒక్కరికీ తమ కులం గురించి చెప్పే ఆప్షన్ ఉంటుంది. జనాభా లెక్కల సేకరణలో ఈసారి వస్తున్న పెద్ద మార్పు ఇదే. 1931 తర్వాత ఇప్పుడు జనగణన, కులగణనను ఒకేసారి చేపడుతున్నారు.

## అమెరికాలో కాల్పులు.. చిన్నారి సహా ముగ్గురు మృతి




అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం రేగింది. ఉటా రాష్ట్రంలోని సెంటెనియల్ పార్క్ లో జరిగిన ఈ ఘటనలో ఏనిమిది నెలల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.ఆదివారం రాత్రి వెస్ట్‌ఫెస్ట్ కార్నివాల్‌లో కాల్పులు జరిగినట్లు వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు తెలిపారు. 'సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయ' అని పోలీసులు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ఘటనలో 8 నెలల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. మరో ఇద్దరు గాయపడినట్లు వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ ఇద్దరిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.?

## ఆహార పంపిణీ కేంద్రాల వద్ద ఇజ్రాయెల్ దాడులు.. 38 మంది పాలస్తీనియన్ల మృతి

గాజాలో ఇజ్రాయెల్ మారణహోమాన్ని సృష్టిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. గాజాలోని నివాస ప్రాంతాలు, ఆసుపత్రులపై విరుచుకుపడుతోంది. తాజాగా ఆహార పంపిణీ కేంద్రాల వద్ద ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 38 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పలువురు గాయపడినట్లు పేర్కొంది.కాగా, గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం మొదలైన విషయం తెలిసిందే. ఈ గాజా పోరు మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియన్ల సంఖ్య 50 వేలు దాటింది. ఈ యుద్ధంలో 55 వేల మందికిపైగా మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. సుమారు 1,24,901 మంది గాయపడినట్లు పేర్కొంది. హమాస్‌ను అంతమొందించి ఆ ఉగ్రసంస్థ చెరలో ఉన్న బందీలను విడుదల చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ సేనలు తెలిపాయి. గాజాస్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇటీవలే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. గాజాస్ట్రిప్‌ను సంపూర్ణంగా స్వాధీనం చేసుకునే వరకు ఇజ్రాయెల్ వెనుకడుగు వేయబోదన్నారు. గాజాస్ట్రిప్ వద్ద భీకర పోరు సాగుతుందని, దాంట్లో ప్రగతి సాధిస్తున్నట్లు ఆయన చెప్పారు. గాజాస్ట్రిప్ ఏరియాను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుంటామన్నారు. విజయం సాధించాలంటే ఆ దిశగానే ప్రయత్నాలు సాగించాల్సి ఉంటుందన్నారు.

# అత్యుత్సాహం.. కస్టమర్లను బలవంతంగా పంపించేసి..

## నిలోఫర్ కేఫ్‌ను మూసివేసిన పోలీసులు

హైదరాబాద్‌లో పోలీసులు మరోసారి అత్యుత్సాహం చూపించారు. తెలంగాణ భవన్ సమీపంలో బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 12లో ఉన్న నిలోఫర్ కేఫ్‌ను ఉన్నపళంగా మూసివేయించారు. కేఫ్ లోపల ఛాయ్ తాగుతున్న కస్టమర్లను కూడా బలవంతంగా బయటకు నెట్టుకొచ్చి అక్కడి నుంచి పంపించేశారు.%ఫార్ములా ఈ కార్ రేసు కేసులో విచారణ భాగంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణ భవన్ నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం గేటు వద్దే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కార్యకర్తలు నిలోఫర్ కేఫ్ దగ్గర గుమిగూడే అవకాశం ఉందని భావించిన పోలీసులు అత్యుత్సాహం చూపించారు. నిలోఫర్ కేఫ్‌లో ఛాయ్ తాగుతున్న వారిని బలవంతంగా బయటకు పంపించేశారు. అనంతరం కేఫ్‌ను మూసివేశారు. దీన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాను కూడా అక్కడి నుంచి పంపించేశారు. అలాగే కేఫ్ సమీపంలో కనిపించిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.





# ధరలు పెరిగాయి..

హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 95130 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87200 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 71350 దగ్గర ట్రేడ్ అయింది.

పసిడి ప్రియులకు ఊరటనిచ్చేలా గత కొంతకాలం నుంచి బంగారం ధరలు తగ్గతూ వచ్చాయి. నెల క్రితం లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా 93 వేలకు పడిపోయింది. 22 క్యారెట్ల బంగారం 90 దిగువన ట్రేడ్ అవుతోంది. దీంతో శుభకార్యాలకు బంగారం కొనాలనుకున్న వారు షాపులకు ఎగబడ్డారు. మరికొంతమంది మాత్రం బంగారం ఇంకా కొంచెం తగ్గితే తీసుకుందామని అనుకున్నారు. అయితే, ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. బంగారం ధరలు పెరిగాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

హైదరాబాద్‌లో బంగారం ధరలు .. గుడ్ రిటర్న్ వెబ్ సైట్ ప్రకారం.. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 95130 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87200 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 71350 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, ఈ రోజు 18,22,24 క్యారెట్ల బంగారంపై 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఈ రోజు 95140 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87210 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 71360 దగ్గర ట్రేడ్ అవుతోంది.

వెండి ధరలు ఇలా.. గుడ్ రిటర్న్ వెబ్ సైట్ ప్రకారం.. హైదరాబాద్ నగరంలో వెండి ధరలు ప్రతీ నిత్యం తగ్గుతూ వెళుతున్నాయి. బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు స్థిరంగా తగ్గుతున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి ధర 10800 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,08000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాములపై 10 రూపాయలు, కేజీపై 100 రూపాయలు తగ్గింది. ఈ రోజు 100 గ్రాముల వెండి ధర 10790 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ బంగారం ధర 1,07,900 దగ్గర ట్రేడ్ అవుతోంది.




## మంచి క్రెడిట్ స్కోరు ఉంటే బోలేడు ప్రయోజనాలు..లోన్లతోపాటు జాబ్స్ కూడా..

మీరు లోన్ కోసం అప్లై చేసే క్రమంలో క్రెడిట్ స్కోర్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఒక్క లోన్ మాత్రమే కాదు, మంచి క్రెడిట్ స్కోర్ వల్ల అనేక లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

పలువురు ఉద్యోగులు లేదా వ్యాపారస్థులు లోన్స్ తీసుకుని సమయానికి చెల్లించడంలో విఫలమవుతుంటారు. దీంతో వారి క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది. కానీ మంచి క్రెడిట్ స్కోర్ ఉండటం వల్ల అనేక లాభాలు ఉన్నాయని ఆర్థిక నిపుణులు చెబ్నుతున్నారు. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.

1. తక్కువ వడ్డీ రేట్లకు లోన్స్.. మీ క్రెడిట్ స్కోరు ఎక్కువగా ఉంటే, బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (%చీదీఖీజం%) మీకు తక్కువ వడ్డీ రేట్లకు లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాయి. ఈ క్రమంలో ఒక వ్యక్తి 776 స్కోరుతో ఉన్నప్పుడు, ప్రైవేట్ బ్యాంక్ 25 బేసిస్ పాయింట్ల తగ్గింపు ఇచ్చి, 8.65% వడ్డీ రేటుతో హెూమ్ లోన్ ఇస్తుంది.

2. ప్రీమియం క్రెడిట్ కార్డులు, అధిక క్రెడిట్ లిమిట్లు.. మీ క్రెడిట్ స్కోరు 750 పైగా ఉంటే, మీరు ప్రీమియం క్రెడిట్ కార్డులు పొందే అవకాశం ఉంటుంది. ఈ కార్డుల ద్వారా అధిక రివార్డులు, క్యాష్‌బ్యాక్‌లను తక్కువ వడ్డీ రేట్లకు పొందవచ్చు. అలాగే, బ్యాంకులు మీకు అధిక క్రెడిట్ లిమిట్లను మంజూరు చేస్తాయి. అది మీ ఆర్థిక స్వతంత్రతను పెంచుతుంది.

3. ఇన్సూరెన్స్ ప్రీమియమ్‌లలో తగ్గింపు..ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా మీ క్రెడిట్ స్కోరును పరిశీలిస్తాయి. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నవారికి తక్కువ ప్రీమియమ్‌లను అందిస్తాయి. ఉదాహరణకు, ఒక వ్యక్తి 800 స్కోరుతో ఉన్నప్పుడు, అతను తన కార్ ఇన్సూరెన్స్ ప్రీమియమ్‌పై 15% తగ్గింపు పొందుతాడు. ఆ క్రమంలో వార్షికంగా రూ.5,000 వరకు ఆదా చేసుకోవచ్చు.

4. ఉద్యోగ అవకాశాల్లో..అన్ని రంగాల్లో కాకపోయినా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో ఉద్యోగాల కోసం అప్లై చేసిన తర్వాత, ఎంపిక చేసే క్రమంలో మీ క్రెడిట్ స్కోరు తప్పకుండా పరిశీలిస్తారు. ఉదాహరణకు ఒక వ్యక్తికి 800పైగా క్రెడిట్ స్కోర్ ఉన్నప్పుడు, అతనికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో జాబ్స్ విషయంలో కూడా క్రెడిట్ స్కోర్ కీలకంగా మారుతుందని గుర్తుంచుకోవాలి.


5. నిర్వహణలో సౌలభ్యం..మంచి క్రెడిట్ స్కోరు ఉన్నప్పుడు, మీరు మీ ఆర్థిక వ్యవహారాలను సులభంగా నిర్వహించుకుంటారు. మీరు తక్కువ వడ్డీ రేట్లతో లోన్‌లను పొందుతారు. ప్రీమియం క్రెడిట్ కార్డులతోపాటు ఇన్సూరెన్స్ ప్రీమియమ్‌లలో తగ్గింపు లభిస్తుంది. ఇది మీ ఆర్థిక భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.




# ఆరోగ్యం- మహాభాగ్యం

## చల్దులారగిద్దాం!





ఒకప్పుడు మన పెద్దలు అల్పాహారానికి బదులు చల్దినే తినేవాళ్లు. శ్రీకృష్ణుడు గోపబాలురతో కలిసి చలువ అన్నం, ఇతర పదార్థాలను తినే ఘట్టం 'చల్దులారగించుట' పేరిట పాఠ్యపుస్తకాల్లో చేరింది. నిన్నటి అన్నాన్ని పెరుగు తదితర పదార్థాలతో కలిపి తినేందుకు సిద్ధం చేస్తే దాన్నే చల్ది అన్నం, చద్ది అన్నం అంటాం. మన దగ్గరే కాదు, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒడిశా ప్రాంతాల్లోనూ దీన్ని చేసుకుంటారు. అయితే చేసే విధానాల్లో కొద్ది కొద్ది తేడాలున్నాయి. ఎలా చేసినా సరే, శరీరాన్ని చల్లబరిచి, సత్తువనిచ్చే చల్ది అన్నం వేసవిలో అమిత ఆరోగ్య ప్రదాయినిగా పని చేస్తుంది. ప్రొబయాటిక్ లక్షణాలూ పుష్కలంగా ఉన్న ఈ తరహా అన్నాలు ఇప్పుడు కార్పొరేట్ డైట్‌లోనూ భాగమైపోయాయి. మరి మండుటెండల్లో మల్లెపువ్వులా చల్లగా ఉండేందుకు మనమూ ఈ అన్నాలను చేసుకుని తిందామా!

1 చద్దన్నం

తెలుగు రాష్ట్రాల్లో చద్దన్నం లేదా గంజి అన్నంగా పిలిచే ఇది అచ్చమైన ప్రొ బయాటిక్ ఆహారం. కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాకు మేలు చేయడమే కాకుండా, శరీరానికి చలవ చేసే స్వభావం కలిగి ఉంటుంది. ఎప్పుడు తిన్నా బలవర్ధకమే అయిన ఈ ఆహారం ఎండకాలం పొద్దునపూట తినడం మరింత శ్రేయస్కరం.

ఎలా చేయాలి?..రాత్రి మిగిలిన అన్నం ఒక గిన్నెలో (మట్టిముంత అయితే మరీ మంచిది) తీసుకుని గడ్డలు లేకుండా మెత్తగా కలపాలి. తర్వాత ఓ మోస్తరు గిన్నె అన్నానికి ఒక పెద్ద గ్లాసుడు నీళ్లను తీసుకుని అందులో పోయాలి. కొందరు ఇక్కడ వేడినీటిని పోస్తారు. ఏదైనా ఫర్వాలేదు. అంతే మోతాదులో అంటే దాదాపు అన్నం మునిగేలా కాచిన పాలు పోయాలి. ఇవి కాస్త గోరువెచ్చగా అనిపించినప్పుడు ఓ స్పూను పెరుగును వేసి కలియబెట్టాలి. కాస్త పెద్ద ముక్కలుగా తరుక్కున్న ఉల్లిపాయలు, కడిగిన పచ్చిమిరపకాయలు కూడా అందులో వేసి మూతబెట్టాలి. తెల్లవారాక అన్నాన్ని బాగా కలిపి, కాస్త ఉప్పు జోడించి, ఏదైనా ఊరగాయ నంచుకుని తింటే ఆహా%ఔా% అమృతం అనిపించేలాంటి రుచి వస్తుంది.



2 తరవాణి.. తెలుగు రాష్ట్రాల్లో మరో సుప్రసిద్ధ చల్ది అన్నం తరవాణి. ఇది ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో చేస్తారు. పకాలన్నం అని కూడా పిలుస్తారు. ఎండవేళ శరీరానికి చలవ చేయడమే కాదు, ఎంతో బలాన్నీ ఇస్తుంది. ఉగాది రోజు కుండలాంటి మట్టిగిన్నె లేదా కాస్త పెద్దముంత కొని శ్రీరామ నవమి రోజున తరవాణి తయారీ ప్రారంభిస్తారు. జూన్‌లో బాగా వానలు పడే వరకూ ఇది కొనసాగుతుంది. ఆ రోజు కుదరకపోతే మరో మంచిరోజు చూసుకుని, నీళ్లలో నానబెట్టి తుడిచి పెట్టుకున్న కుండకు పసుపురాసి బొట్టు పెట్టి మొదలుపెడతారు.

తయారీ విధానం.. ముందుగా ఒక గిన్నెడు గంజి ఒంపి పక్కకు పెట్టుకోవాలి. దాన్ని కుండలో పోసి, చల్లారిన అన్నం అందులో వేసుకొని మూత పెట్టుకోవాలి. ఈ కుండను గాలి తగిలే శుభ్రమైన ప్రదేశంలో ఉంచాలి. దీన్ని ఇలా మూడు రోజులపాటు వదిలేయాలి. అప్పుడు మూత తీసి చూస్తే పులిసిన ద్రవం ఉంటుంది అదే తరవాణి, అందులో ఉండే అన్నాన్ని తరవణ్ణం అని పిలుస్తారు. ఇందులో ప్రొ బయాటిక్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇలా మూడు రోజుల తర్వాత పై తేటను ఒంపుకుని అందులో కాస్త మజ్జిగ, ఉప్పు, దబ్బాకులు వేసి వేసవి పానీయంలా తాగుతారు. వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది ఇది. ఈ పులిసిన అనాన్ని ఉప్పు, పచ్చడి, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయల ఆదరువుతో అల్పాహారంగా తీసుకుంటారు. అయితే ఈ కుండలోని పదార్థం వాడుకున్నాక చివర్లో కొంత మిగుల్చుతారు. అందులోనే ఆ రోజు వంపిన గంజి, మిగిలిన అన్నం వేస్తారు. అలా వారం, పది రోజులపాటు కొనసాగిస్తారు. తర్వాతే కుండ ఖాళీ చేసి బియ్యప్పిండిలాంటి వాటితో శుభ్రం చేసి, మళ్లీ గంజి అన్నం వేయడం మొదలు పెడతారు. అయితే తొలిరోజు వేసిన అన్నం చివరిరోజు దాకా పాడవకపోవడం ఇందులోని ప్రత్యేకత. కుండకడిగే రోజు అందులోని పదార్థాన్ని కాస్త పక్కకు పెట్టి, కడిగిన కుండలో దాన్ని వేసి, మళ్లీ ఆ రోజు గంజి, అన్నం కలుపుతారు.

3 నీరాహారం.. చద్దన్నం తరహాలోనే తమిళనాడు, కేరళ ప్రాంతంలో నీరాహారంను చేసుకుంటారు. అయితే ఇది మన అన్నంలా ఘనపదార్థంలా కాకుండా జావ తరహాలో ఉంటుంది. దీన్ని బియ్యం లేదా జొన్నలతో చేస్తారు. మనలాగే బాగా వేడి ఉండే ఆ రాష్ట్రాల్లోనూ చలవ కోసం ఇలాంటి ఆహారాన్ని తీసుకుంటారు. అల్సర్లను తగ్గించే స్వభావం దీనికి ఉంటుందట. నిశీనీర్, పులిచాతన్ని, సొరుతన్నిలాంటి రకరకాల పేర్లతో పిలుస్తారు.

ఎలా చేస్తారంటే?.. కొద్దిగా అనాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని, అది మునిగేలా నీళ్లు పోసి మూతబెట్టి రాత్రంతా వదిలేయాలి. ఉదయం అయ్యాక నీళ్లలో ఉన్న అన్నాన్ని మెత్తగా మెదిపి, సన్నగా తరిగిన కొత్తిమీర, కరివేపాకు, పచ్చిమిరపకాయలు, ఉల్లిగడ్డ ముక్కలు వేయాలి. కాస్త ఉప్పు కూడా వేసి, కొద్దిగా నీళ్లు పోసి చిలికిన పెరుగు లేదా చిక్కటి మజ్జిగను కూడా జోడించాలి. ఇప్పుడు పదార్థాలన్నీ అన్నానికి పట్టేలా చేతితో నలుపుతూ కలపాలి. పల్చగా ద్రవ రూపంలో ఉండే ఈ నీరాగా(హా)రాన్ని గ్లాసుల్లో పోసుకుని పొద్దునపూట తాగుతారు.

4 రైస్ కంజి..వేసవి తాపాన్ని తట్టుకునేందుకు శరీరాన్ని సిద్ధం చేసే మరో రకం చల్ది అన్నం రైస్ కంజి. దీన్ని ఎక్కువగా కేరళలో చేసుకుంటారు. ఒడిశా, తమిళనాడుల్లో కూడా ఇదే పేరుతో దాదాపు ఇదే తరహా చల్ది అన్నాన్ని తయారు చేసుకుని తింటుంటారు. ఇది అజీర్తి, ఎసిడిటీలాంటి వాటిని తగ్గించి కడుపులోని హానికారక పదార్థాలను బయటికి పంపించేందుకు సాయపడుతుంది.

చేస్తారిలా..ముందురోజు మధ్యాహ్నం వండి పెట్టుకున్న అన్నాన్ని ఓ పెద్ద కప్పెడు.. మట్టిపాత్రలోకి తీసుకోవాలి. తర్వాత అందులో ఓ కప్పు మంచినీళ్లు పోయాలి. రాత్రంతా%ఔా% అంటే ఎనిమిది నుంచి పదిగంటల పాటు ఇలా వదిలేయాలి. ఈ సమయంలో అన్నం దాదాపు మొత్తం నీళ్లను పీల్చుకుంటుంది. ఇప్పుడు మట్టిపాత్రలో ఉన్న ఈ పదార్థాన్ని మిక్సీలో వేసి మరీ పేస్ట్ కాకుండా తిప్పాలి. దాన్ని మరో గిన్నెలోకి మార్చుకుని కాస్త ఉప్పు, ఓ అరకప్పు గట్టి పెరుగు కలుపుకోవాలి. పొయ్యి మీద చిన్న మూకుడు పెట్టుకుని, కొద్దిగా కొబ్బరినూనె వేసి పోపు గింజలు చిటపటలాడాక, కాస్త ఇంగువ వేయాలి. అందులోనే సన్నగా తరిగిన కరివేపాకు, కొత్తిమీర, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయలు వేసి తురిమిన అల్లాన్ని జోడించాలి. రవ్వంత ఉప్పు కూడా వేశాక%ఔా% ఈ పోపును ఇందాక మిక్సీ పట్టి పెట్టుకున్న మిశ్రమానికి కలుపుకొంటే రైస్ కంజీ సిద్ధమైనట్టే. ఆరు నెలల పిల్లలు మొదలు తొంభై ఏండ్ల పెద్దల దాకా ఎవరైనా దీన్ని హాయిగా తినొచ్చు. అల్పాహారంగానే కాదు, కొందరు మధ్యాహ్నం పూటా ఓ పట్టు పడతారు.

# మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం..

### వైరా ఎస్సై పుష్పాల రామారావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 /వైరా (అక్షరంన్యూస్)

మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైరా పట్టణంలో బ్రాహ్మణపల్లికి చెందిన యువత కు అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఇప్పటికే పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారిని ఆ మహమ్మారి వ్యవసనాల నుండి బయట పడేసేందుకు డి ఎడిక్షన్ కేంద్రాలు కూడా నిర్వహించబడుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పోలీస్ సిబ్బంది, బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## విద్యాహక్కు చట్టం 2009ను అమలు చేయాలి

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్..



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 22/అక్షరం న్యూస్ – : విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం దేశంలోని 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ప్రైవేటు విద్యాసంస్థలలో 25% రిజర్వేషన్ కల్పించాలని, 2009 లో చట్టం చేసినా విద్యాహక్కు చట్టాన్ని ఏ ప్రైవేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని ఆరోపించారు. పాలకులే పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తూ ఉండటం చేత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి అరకొర నిధులు కేటాయించాడం మూలంగా విద్యా రంగం సంక్షోభంలో పడి అట్టడగు వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యాహక్కు చట్టం 2009(ఆర్ టీ ఈ )అమలు కొరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవి కుమార్, వంగా రవి శంకర్, పూణెం మురళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి...





వైరా ఎస్ఐ పి. రామారావుకి వినతి పత్రం అందజేసిన..

భీమ్ వారియర్స్, అంబేద్కర్ యువజన సంఘం, సిరిపురం

వైరా మండల కి ఆమడ దూరంలో

ఉన్నటువంటి కేజీ సిరిపురం గ్రామంలో

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగినది దీనికి నిరసనగా ఆ గ్రామంలోని భీమ్ వారియర్స్ అంబేద్కర్ సంఘాలు ఎమ్మార్పీఎస్ సంగాల ఆధ్వర్యంలో నిరసన చేసిన నేపథ్యంలో వెంటనే స్థానిక ఎస్సై రామారావు అక్కడికి విచ్చేసి విషయాల్ని పూర్తిగా తెలుసుకొని మరియు ఆ సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ ఘటనపై అంబేద్కర్ సంఘం, భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో ఎస్సై కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే ఎస్ఐ స్పందించి విచారణ చేసి నిందితులని పట్టుకొని కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ స్వేరో, గడ్డం నాగేశ్వరరావు, షేక్ లతీఫ్, ఐనాల భరత్ కుమార్, ఇనుపనూరి ముత్తయ్య,నారపోగు నాగరాజు, తాటి శ్రీను, మతిపొగు నవీన్ కుమార్, గద్దల కమలాకర్,భీమ్ వారియర్స్, అంబేద్కర్ సంఘ నాయకులు, గ్రామ యువత పెద్దలు ప్రజాస్వామ్యవాదులు పాల్గొన్నారు....

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. ..







### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ భీం రావ్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన దారుణ ఘటనను సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రత్యేకించి ఆయన ముక్కు, చూపుడువేలు భాగాన్ని కావాలని లక్ష్యంగా చేసుకుని ధ్వంసం చేయడం అనాగరిక చర్యగా భావించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పేర్కొన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగం రూప శిల్పి, సామాజిక న్యాయం, సమానత్వానికి మార్గదర్శకుడిగా నిలిచిన గొప్ప వ్యక్తి. అలాంటి మహానేత విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరికాదని, ఈ సంఘటన భారత దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, యావత్ భారతీయుల మనోభావాలను కించపరచడమే అవుతుందని అన్నారు. ఐక్యంగా జీవిస్తున్న ప్రజల మధ్య గొడవలను సృష్టించాడనికి చేసిన దుశ్చర్యను సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తూందని, ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు, ప్రభుత్వాన్ని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.

## మల్లాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 22 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు.

## జర్నలిస్టుల హక్కుల సాధనే నా లక్ష్యం నూతన అధ్యక్షుడు సుదర్శన్ పని ముదిరాజ్

ఓదెల /పెద్దపల్లి జూన్ 22(అక్షరం న్యూస్ )

జర్నలిస్టుల హక్కుల సాధనే తమ లక్ష్యం అని నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుదర్శన్ పని ముదిరాజ్ అన్నారు ఈ సందర్భంగా ఆదివారం ఓదెల ప్రెస్ క్లబ్లో మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుల వీరేశం అధ్యక్షతతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నూతన అధ్యక్షుని ఎన్నుకోవడం కోసం దీర్ఘంగా చర్చ నిర్వహించారు అనంతరం జరిగిన ఓటింగ్లో సుదర్శన్ ముదిరాజ్. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్ ముదిరాజ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలని నాకు ఈ అవకాశం కల్పించిన పెద్దలకు ప్రత్యేక నమస్కారాలు తెలియజేస్తూ అదనంగా నామీద బాధ్యతలు ఉన్నందున



బాధ్యతలు విస్మరించకుండా ప్రెస్ క్లబ్ కు ఎలాంటి మచ్చ తేకుండా నా వంతు కృషి చేస్తానని ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తోడ్పడతానని అదేవిధంగా ప్రెస్ మిత్రుల హక్కుల సాధన కోసం అనుక్షణం అన్వేషిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ప్రత్యేక చర్య తీసుకుంటానని అన్నారు జర్నలిస్టులకు ఉన్న సమస్యలను పై ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి మనకు రావాల్సినటువంటి సంక్షేమ పథకాలు మనకు కావలసినటువంటి హక్కుల కోసం అనుక్షణం ఆలోచిస్తూ మిత్రుల సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతానని నా యొక్క ప్రయాణంలో జర్నలిస్టులు అభివృద్ధి కోసం జర్నలిస్టుల హక్కుల కోసం ప్రతి ఒక్కరు నాకు సహా సహకారాలు అందించాలని కోరారు కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఇరుకుల వీరేశం శ్రీరాముల కొమురయ్య చెరుకు శంకర్ తోటపల్లి మహేష్ రాచర్ల తిరుపతి షబీర్ భాష సల్పాల ప్రశాంత్ వంగ మహేష్ నల్లగొని వెంకటేష్ గౌడ్ బండారి వినోద్ తోకల మహేందర్ అంబాల కుమార్ రాజు ఏ వన్ రాజు తో పాటు ఉప్పల శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులను నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదు..







**గొర్రెల పెంపకం దారుల సమావేశంలో యాదవ సంఘ%శీ% నాయకుల డిమాండ్....**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలోనే కాకుండా తెలంగాణలోూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు యాదవులు కీలక పాత్ర వహించారని, ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు గా రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కలిగించకుండా మొండి చేయి చూపించిందని, భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలోగాని, జిల్లా రాష్ట్రస్థాయి నామినేట్ పదవులలోగాని యాదవులను నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం తప్పదని అఖిల భారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అఖిలభారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెల సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జిల్లా గొర్రెలు పెంపకం దారుల సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నాడు ఖమ్మం బైపాస్ రోడ్ లోని స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా 1992-93 లో గొర్రెల సంఘాలను ఏర్పాటు చేసింది, యాదవులకు గొర్రెల మేకల పెంపకం దారుల ఫెడరేషన్ ఏర్పాటు చేసింది, ఫెడరేషన్ కు నిధులు సమకూర్చింది తద్వారా ఎన్సిడిసి స్కీమును, తదితర స్కీములను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గతంలో యాదవులను గుర్తించి రాజకీయ ప్రాధాన్యత కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, మళ్లీ ఇప్పుడు ఏర్పాటైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం యాదవులను తప్పక గుర్తిస్తుందని, యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని సభాముఖంగా కోరారు. జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కురుమ సంఘంఅధ్యక్షులు చిన్నం మల్లేష్, ప్రధాన కార్యదర్శి పగడాల మధు, జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు అల్లిక అంజయ్య యాదవ్, మేకల నాగేశ్వరరావు లతో పాటు సమావేశమంతా దాదాపు 30 సంవత్సరాలు పైబడి జిల్లా గొర్రెల సంఘాలను యాదవులను అభివృద్ధి పరుస్తూ చైతన్యం కలిగించిన మల్లిబాబు యాదవ్ కు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి కల్పించాలని ఏకవాక్య తీర్మానంతో డిమాండ్ చేశారు. యాదవులే రాజకీయ నిర్ణేతలుగా ఉండాలని, యాదవులు కురుమలు రాజకీయాలు వర్గాలు కతీతంగా ఏకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, గతంలో డిసిసిబి చైర్మన్ లాంటి పదవులు వచ్చాయంటే మనందరి ఐక్యత వలన సాధ్యపడిందని, ఇప్పుడు కూడా గొర్రెల సంఘాల హక్కుల కొరకు రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వక్తలు పిలుపునిచ్చారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, కార్పొరేషన్ పరిధిలోని యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని, ఎన్సీడీసీ ఎస్ ఆర్ డి పి స్కీమును పునరుద్ధరించాలని, గొర్రెల మార్కెట్ యార్డ్ కొరకు కేటాయించిన స్థలమును అభివృద్ధి పరచాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని పలు డిమాండ్లు చేశారు. ఈ సందర్భంగా గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శిగా మేకల నాగేశ్వరరావు, మండలాల అధ్యక్షులు గా నేలకొండపల్లి - మల్లెబోయిన ఉపేందర్, రఘునాథపాలెం- మంద నాగేశ్వరరావు, తిరుమలాయపాలెం- మేకల సైదులు, ఖమ్మం రూరల్ - మెండె వెంకటేష్, గోపరాజు యాదవ్, వర్దబోయిన నరసింహారావు- ఏన్కూరు, మద్దిబోయిన పంపాద్రి - తల్లాడ, ఎనుముల రాము - కల్లూరు, పదిమల నరేష్- కొణిజర్ల, జెట్టి రామారావు - వేంసూరు, కర్రి కుటుంబరావు- పెనుబల్లి అదేవిధంగా తదితర మండలాలకు అధ్యక్ష నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు, చంద్రకాని గట్టయ్య, తెల్లబోయిన రమణ, గూదే భద్రయ్య, మల్లె పోయిన శ్రీనివాస్,తుప్పాతి. రవికుమార్, , ఎనుముల రుక్మిణి, కనక బండి విజయలక్ష్మి, నూకల సైదులు, మొ రిమేకల కోటయ్య, సత్తి వెంకన్న,బట్ట కోటేశ్వరరావు, జోనబోయిన పాపయ్య, మారుతి ఎట్టయ్య, బండారు రాములు మరియు తదితర గొర్రెల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వరసిద్ధి వినాయక మందిరం 8.వార్షికోత్సవం..







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ జూన్ 22 (అక్షరంన్యూస్)

వరసిద్ధి వినాయక మందిరం లో మందిరం ఎనిమిదో వార్షికోత్సవం అత్యంత ఘనంగా భక్తుల మధ్య జరిగింది ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామివారికి పంచామృత నవరసపల అభిషేకాలు గోపూజలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు అనంతరం మందిరంలో శ్రీ వాసవి నటరాజ బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు రెండు వేల మందికి పైగా అన్న ప్రసాదం స్వీకరించారు. అన్న ప్రసాద కార్యక్రమాన్ని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు ఏపూరి కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు రాజారావు ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు అనంతరం మందిరంలో భగవద్గీత కంఠస్థ పోటీల్లో బంగారు పతనం సాధించిన మహిళలను మందిర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ పుప్పాల అనంతరామయ్య సెక్రెటరీ రంగా సత్యనారాయణ షిరిడి సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్ మాదినేని దుర్గాప్రసాద్ రాయపూడి వెంకటేష్ నల్లమోతు లక్ష్మీనారాయణ కట్ల సురేష్ పుప్పాల వెంకటేశ్వర్లు పాశం శ్యామ్రేచర్ల పుల్లయ్య రాయపూడి రజిని వేములపణి రాయపూడి ఉష చింత నిప్పు సంధ్య మరియు వాసవి నటరాజ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బండి మార్ధవ్ రెడ్డి కి టిజీ ఐడిసీ చైర్మన్ ముువ్వా విజయబాబు ఘన నివాళి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)

సత్తుపల్లిలి: పట్టణంలో ఎమ్మార్ గార్డెన్ నందు జరుగుతున్న బండి చెన్నకేశవరెడ్డి కుమారుడు బండి మార్ధవ్ వెంకటేశ్వర్ రెడ్డి దశదిన కర్మ లో పాల్గొని చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి కుటుంబ సబ్యులను పరమర్శించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



## బోగినబోయిన మోహన్ రావు కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)

పెనుబల్లి: భావనపాలెం గ్రామానికి చెందిన బోగినబోయిన మోహన్ రావు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)

తిరువూరు: ఏజీఎస్ ఫంక్షన్ హాల్ నందు నల్లమోతు వారి ఆహ్వానం మేరకు, నున్న రామకృష్ణ, మైథిలి దంపతుల కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి ఇషాన్వి ను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు


## బేతిని పల్లవి కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: లింగపాలెం గ్రామానికి చెందిన బేతిని శ్రీనివాసరావు పెద్ద కోడలు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## కర్నాటి రవి కుమార్తె అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: సదాశివునిపాలెం గ్రామానికి చెందిన కర్నాటి రవి, ధనలక్ష్మి దంపతుల కుమార్తె అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## విజయ్ దేవరకొండపై కేసు నమోదు

**'రెట్రో' ప్రీ రిలీజ్ వేడుకల్లో విజయ్ వ్యాఖ్యలు**



శేరిలింగంపల్లి, జూన్ 22 : సినీ నటుడు విజయ్ దేవరకొండపై రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఏప్రిల్ 26న తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ రాయదుర్గంలోని జేఆర్సీ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'కశ్మీర్ మనదే.. కశ్మీర్ ప్రజలు మనవాళ్లే.. 500 ఏండ్ల క్రితం ట్రైబల్స్ యుద్ధం చేసిన రీతిలో పాకిస్తాన్ భారత్‌పై యుద్ధం చేస్తున్నది. భారత్ పాకిస్తాన్‌పై యుద్ధం చేయాల్సిన అవసరం లేదు. తిండి, నీళ్లు లేక అక్కడి ప్రజలే పాకిస్తాన్‌పై యుద్ధం చేస్తారని వ్యాఖ్యానించారు. దీంతో తమను కించపరిచేలా విజయ్ దేవరకొండ వ్యాఖ్యలు ఉన్నాయని జేఏసీ ఆఫ్ ట్రైబల్ కమ్యూనిటీస్ స్టేట్ ప్రెసిడెంట్ నెనావత్ అశోక్ కుమార్‌నాయక్ ఈ నెల 17న రాయదుర్గం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కోర్టు అనుమతితో శనివారం విజయ్ దేవరకొండపై కేసు నమోదు చేశారు.

## ప్రిన్స్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్




హీరో ప్రిన్స్, సుహానా ముద్వాన్ జంటగా ఓ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ రూపొందుతున్నది. సునైనా, నెల్లూరు సుదర్శన్ కీలక పాత్రధారులు. కుమార్ రవికంటి దర్శకుడు. కమార్ రవికంటి నిర్మాత. రీసెంట్‌గా ప్రముఖుల సమక్షంలో ఈ సినిమా పూజా కార్యక్రమాలు జరిగాయి. మహూర్తపు సన్నివేశానికి బేబీ దియ క్లాప్ కొట్టగా, సుమ రవికంటి కెమెరా స్విచాన్ చేశారు. థ్రిల్లింగ్ అంశాలతోపాటు హృదయాలను హత్తుకునే భావోద్వేగాలు కూడా ఈ కథలో ఉంటాయని, జూలై, ఆగస్ట్ నెలల్లో ఏకధాటిగా చిత్రీకరణ జరుపుతామని, విదేశాల్లో పాటలను చిత్రీకరిస్తామని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి మాటలు: భవాని ప్రసాద్, కెమెరా: జి.అమర్, నిర్మాణం: లైట్ స్టోర్మ్ సెల్యులాయిడ్స్.

## పెద్ది పవర్‌ఫుల్ మూమెంట్



అగ్రహీరో రామ్‌చరణ్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ప్రస్తుతం భారీ యాక్షన్ నైట్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా డీవోపీ రత్నవేలు 'పెద్ది' సెట్స్ నుంచి పవర్‌ఫుల్ మూమెంట్‌ను షేర్ చేశారు. గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌తో భారీ నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నట్టు సోషల్ మీడియాలోని తన వ్యక్తిగత ఖాతా ద్వారా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన షేర్ చేసిన స్టిల్‌లో రామ్‌చరణ్ ఇంటెన్స్, అండ్ బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్టిల్ ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహ్మాన్, సమర్పణ: మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.

# పడగొట్టారు.. నిలబడతారా!




- భారత్ ఆధిక్యం 96 పరుగులు
- ఇంగ్లండ్ 465 ఆలౌట్
- బుమ్రాకు ఐదు వికెట్లు
- బ్రూక్ సెంచరీ మిస్



హెడింగ్లీ: భారత్, ఇంగ్లండ్ మధ్య లీడ్స్‌లో జరుగుతున్న తొలి టెస్టు రసవత్తరంగా సాగుతున్నది. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టును 465 పరుగులకు ఆలౌట్ చేసిన గిల్ సేన.. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 23.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. తద్వారా మెన్ ఇన్ బ్లూ.. 96 పరుగుల ఆధిక్యాన్ని దక్కించుకుంది. అంతకుముందు హ్యారీ బ్రూక్ (112 బంతుల్లో 99, 11 ఫోర్లు, 2 సిక్సర్లు) త్రుటిలో శతకం చేజార్చుకోగా జెమీ స్మిత్ (40), క్రిస్ వోక్స్ (38) ఆదుకోవడంతో ఇంగ్లిష్ జట్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 465 రన్స్ చేసింది. భారత ఏస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (5/83) ఐదు వికెట్ల ప్రదర్శనతో సత్తాచాటగా ప్రసిద్ధ్ కృష్ణ (3/128) మూడు కీలక వికెట్లు పడగొట్టాడు.

అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్‌ఇండియా సైతం దూకుడుగా ఆడుతున్నది. గత ఇన్నింగ్స్‌లో సెంచరీ హీరో యశస్వీ జైస్వాల్ (4) నిరాశపరిచినా కేఎల్ రాహుల్ (47 నాటౌట్), సాయి సుదర్శన్ (30) రెండో వికెట్‌కు 66 పరుగులు జోడించారు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన సాయి.. సెకండ్ ఇన్నింగ్స్‌లో మాత్రం ఆత్మవిశ్వాసంతో ఆడాడు. కానీ మళ్లీ స్టోక్స్ బౌలింగ్‌లోనే వెనుదిరిగాడు. ప్రస్తుతం క్రీజులో రాహుల్‌తో పాటు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (6లి) ఉన్నారు. నాలుగో రోజు తొలి సెషనల్ ఆట కీలకం కానుండటంతో గిల్ సేన ఏంచేస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### పరుగులు.. వికెట్లు.. రిపీట్!

ఓవర్ నైట్ స్కోరు 209/3తో మూడో రోజు ఆటకు వచ్చిన ఇంగ్లండ్ తొలి సెషన్ ఆరంభంలోనే రెండు కీలక వికెట్లు కోల్పోయినా పెద్దగా ఇబ్బందిపడలేదు. రెండో రోజు శతకంతో మెరిసిన ఓలీ పోప్ (106)ను ప్రసిద్ధ్.. మూడో రోజు రెండో ఓవర్‌లోనే ఔట్ చేసి ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. ఆరో స్థానంలో వచ్చిన సారథి బెన్ స్టోక్స్ (20).. బుమ్రాను ఎదుర్కోవడానికి ఇబ్బందిపడ్డాడు. డ్రింక్స్ విరామం తర్వాత సిరాజ్ వేసిన ఓవర్లో స్టోక్స్.. పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే మరో ఎండ్‌లో బ్రూక్ మాత్రం ధాటిగా ఆడాడు. వ్యక్తిగత స్కోరు '0' వద్ద ఔట్ అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న అతడు.. ప్రసిధ్ వేసిన తొలి ఓవర్లోనే 4, 6తో తన ఉద్దేశాన్ని చెప్పకనే చెప్పాడు. ఇన్నింగ్స్ ఆసాంతం అతడి దూకుడు అదే విధంగా కొనసాగింది.

పోప్, స్టోక్స్ త్వరగానే నిష్క్రమించినా జెమీ స్మిత్ (40)తో కలిసి అతడు ఆరో వికెట్‌కు 88 బంతుల్లోనే 73 రన్స్ జోడించాడు. జడేజా బౌలింగ్‌లో సింగిల్‌తో 12వ అర్ధ శతకం పూర్తిచేసుకున్న బ్రూక్.. భారత ఫీల్డర్ల తప్పిదాలతో మరో రెండుసార్లు జీవనదానం పొందాడు. 46 పరుగుల వద్ద పంత్, 82 రన్స్ వద్ద యశస్వీ అతడిచ్చిన క్యాచ్‌లను నేలపాలు చేశారు. రెండు వికెట్లు కోల్పోయినా ఆ జట్టు తొలి సెషన్‌లో 28 ఓవర్లు ఆడి 4o రన్‌రేట్‌తో 118 పరుగులు రాబట్టింది. లంచ్ తర్వాత ప్రసిద్ధ్.. స్మిత్‌ను ఔట్ చేసి మరోసారి భారత్‌కు బ్రేక్‌నిచ్చాడు. బౌండరీ వద్ద జడేజా, సుదర్శన్ సూపర్ క్యాచ్‌తో స్మిత్ పెవిలియన్ చేరాడు. కానీ బ్రూక్ ఆ తర్వాత మరింత వేగంగా ఆడాడు. ముఖ్యంగా సిరాజ్‌ను లక్ష్యంగా చేసుకున్న అతడు.. రెండు ఓవర్ల వ్యవధిలో హైదరాబాదీ పేసర్‌ను 4, 4, 6, 4తో శిక్షించి సెంచరీకి సమీపించాడు. ప్రసిద్ధ్ బౌలింగ్‌లో అతడు 99 పరుగుల వద్ద పుల్‌షాట్ ఆడబోయి లాంగ్ లెగ్ వద్ద శార్దూల్ చేతికి చిక్కడంతో అతడి గుండె పగిలింది.

### బుమ్రా ఫైఫర్

బ్రూక్ నిష్క్రమించినా ఇంగ్లిష్ టెయిలెండర్లు పోరాటాన్ని ఆపలేదు. క్రిస్ వోక్స్ (38), బ్రైడన్ కార్స్ (22) 8వ వికెట్‌కు 55 పరుగులు జోడించారు. ఈ జోడీని సిరాజ్ విడదీశాడు. అయినా అప్పటికే ఇంగ్లండ్.. భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోరు(455)కు దగ్గరగానే వచ్చింది. వోక్స్ క్రీజులో ఉండటంతో ఒకదశలో ఇంగ్లండ్ ఆధిక్యం సాధిస్తుందనే భావించారంతా! కానీ బుమ్రా ఇంగ్లండ్‌కు ఆ అవకాశమివ్వలేదు. 99వ ఓవర్లో వోక్స్‌ను క్లీన్‌బౌల్డ్ చేసిన అతడు.. తన మరుసటి ఓవర్లో టంగ్ (11)నూ బౌల్డ్ చేసి ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరదించడంతో గిల్ సేనకు 6 పరుగుల నామమాత్రపు ఆధిక్యం లభించింది. భారత్ ఆవల ఆడే టెస్టులలో బుమ్రాకు ఇది 12వ ఫైఫర్. తద్వారా అతడు.. కపిల్ దేవ్ (12) రికార్డును అధిగమించాడు.

### ఆ ఆరు క్యాచ్‌లు పట్టుంటే..!

ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో భారత్ చెత్త ఫీల్డింగ్‌తో భారీగానే మూల్యం చెల్లించుకుంది. మన ఫీల్డర్లు ఏకంగా ఆరు క్యాచ్‌లు మిస్ చేస్తే అందులో స్లిప్స్‌లో యశస్వీ జారవిడిచినవే 3 కావడం గమనార్హం. బుమ్రా బౌలింగ్‌లోనే 4 క్యాచ్‌లు నేలపాలయ్యాయి. ఇందుకు భారత్ బాగానే మూల్యం చెల్లించుకుంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన పోప్, బ్రూక్, డకెట్ టీమ్‌ఇండియా ఫీల్డింగ్ తప్పిదాలను అవకాశంగా తీసుకుని ఆ జట్టుకు భారీ స్కోరునందించారు. డకెట్ ఇచ్చిన రెండు క్యాచ్‌లలో ఒకదాన్ని జైస్వాల్ మరొకదాన్ని జడేజా మిస్ చేశారు. బుమ్రా 31వ ఓవర్లో పోప్ ఇచ్చిన క్యాచ్‌ను జైస్వాల్ జారవిడిచాడు. ఇక బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌లను పంత్, జైస్వాల్ వదిలేశారు. ఇవి మ్యాచ్ ఫలితంపై తప్పకుండా ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు

సంక్షిప్త స్కోర్లు

భారత్ తొలి ఇన్నింగ్స్: 471 ఆలౌట్‌బీ ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 465 ఆలౌట్ (పోప్ 106, బ్రూక్ 99, బుమ్రా 5/83, ప్రసిద్ధ్ 3/128)బీ భారత్ రెండో ఇన్నింగ్స్: 23.5 ఓవర్లలో 90/2 (రాహుల్ 47లి, సాయి 30, స్టోక్స్ 1/18)

## ఓటములకు తెర.. భారత పురుషుల హాకీ జట్టుకు తొలి గెలుపు




అంట్వెర్ప్ (బెల్జియం): ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ యూరోపియన్ అంచెలో భారత జట్టు వరుస ఓటముల పరంపరకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. ఏడు పరాభవాల తర్వాత భారత జట్టు.. ఆదవారం జరిగిన మ్యాచ్‌లో 4-3తో బెల్జియంపై గెలిచి ఊరట విజయాన్ని దక్కించుకుంది. ఆట చివరి క్వార్టర్‌లో మరో రెండు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా 3-3తో ఉన్న సమంగా ఉన్నప్పటికీ పెనాల్టీ స్ట్రోక్ అవకాశాన్ని భారత సారథి హర్మన్‌ప్రీత్.. గోల్‌గా మలచడంతో మెన్ ఇన్ బ్లూ విజయదరహాసం చేసింది. పురుషుల జట్టు ఓటముల గండాన్ని అధిగమించినా అమ్మాయిలకు మాత్రం ఓటమి తప్పలేదు. శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్.. 0-2తో బెల్జియం చేతిలో ఓడి ఆరో పరాభవాన్ని మూటగట్టుకుంది.

## భారత్‌కు ఏడు పతకాలు ఖాయం




మహె (సిషెల్స్): తూర్పు ఆఫ్రికా దేశమైన సిషెల్స్‌లో జరుగుతున్న నేషనల్ డే బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత బాక్సర్లు దేశానికి ఏడు పతకాలు ఖాయం చేశారు. పురుషుల విభాగంలో ఆదిత్య ప్రతాప్ (65 కిలోలు), నీరజ్ (75 కి.), హిమాన్ష్ శర్మ (50 కి.), ఆషిష్ ముద్ధనియ (55 కి.), అన్మోల్ (60 కి.), కార్తీక్ దలాల్ (70 కి.) ఫైనల్ చేరి మెడల్స్ ఖాయం చేసుకున్నారు. ఇదే టోర్నీలో గౌరవ్ చౌహాన్ (90 కి.) నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించడంతో భారత్ మొత్తం ఏడు పతకాలు సొంతం చేసుకోనుంది.

## టీ20 ప్రపంచకప్ ఆడనున్న కెనడా



ఒంటరియొ (కెనడా): వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో ఆడేందుకు గాను కెనడా అర్హత సాధించింది. అమెరికా క్వాలిఫయర్స్‌లో భాగంగా ఆ జట్టు.. ఆఖరి మ్యాచ్‌లో బహ్మాస్‌ను ఓడించడమే గాక వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలవడంతో వరల్డ్ కప్ ఆడే అవకాశాన్ని దక్కించుకుంది.
కెనడా.. అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా ముగిసిన గత ఎడిషన్‌లోనూ ఆడింది. ఇక 20 దేశాలు పాల్గొనబోయే 2026 ఎడిషన్‌లో ఇప్పటికే భారత్, శ్రీలంకతో పాటు ఆఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, యునైటెడ్ స్టేట్స్, వెస్టిండీస్, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్ అర్హత సాధించగా తాజాగా ఆ జాబితాలో కెనడా చేరింది. మిగిలిన ఏడు జట్లలో రెండింటిని యూరప్ క్వాలిఫయర్ ద్వారా ఎంపిక చేయనుండగా మరో రెండు జట్లను ఆఫ్రికా క్వాలిఫయర్‌లో, మూడింటిని ఆసియా-ఈఏపీ క్వాలిఫయర్స్‌తో భర్తీ చేయనున్నారు.

## ధనుష్.. జాతీయ పురస్కారంపై చిరంజీవి కీలక వ్యాఖ్యలు

"దేవ పాత్రలో ధనుష్‌ని తప్ప ఎవరినీ ఊహించుకోలేం. ఓ సన్నివేశంలో బెగ్గర్ పాత్రలో ధనుష్‌ని గుర్తించలేకపోయా. అంతగా ఒదిగిపోయాడు. అంత స్టార్ ఇమేజ్ ఉండి ఇలాంటి క్యారెక్టర్ చేయగలిగే యాక్టర్ ఎవరైనా ఉన్నారంటే అది ఇండియాలో ధనుష్ ఒక్కరే. అంత నేచురల్‌గా క్యారెక్టర్‌లో ఇమిడిపోయారు. ఈ సినిమాతో తనకి బెస్ట్ యాక్టర్ అవార్డు రావాలి. తనకు అడ్వాన్స్ కంగ్రాజులేషన్స్ చెప్తున్నాను. ఆయనకు రాకపోతే అసలు నేషనల్ అవార్డు అనేదానికి అర్థమే లేదు. తనకి ఈ సినిమాకి అవార్డు వస్తే కనుక ప్రతి ఒక్కరికి గర్వకారణం" అని చిరంజీవి అన్నారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన 'కుబేర' సక్సెస్ సెలబ్రేషన్స్‌కు ఆయన అతిథిగా హాజరయ్యారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక కీలక పాత్రలో పోషించిన కుబేర' ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి హిట్ టాక్‌తో ముందుకెళ్తుంది.

ఈ సందర్భంగా సక్సెస్ మీట్‌కి అతిథిగా హాజరైన చిరంజీవి మాట్లాడుతూ "కుబేర సక్సెస్ మీట్ నా సక్సెస్ మీట్‌లా అనిపిస్తుంది. అలాంటి ఆనందాన్ని ఇక్కడ పొందుతున్నాను. ఇక్కడ ఉన్నవాళ్లంతా నాకు కావలసిన వాళ్లే. ఈ టీమ్ మొహంలో ఆనందం చూస్తుంటే ఇది నా సక్సెస్‌లా అనిపిస్తోంది. ఇక్కడకి నేను గెస్ట్ గా రాలేదు. మీలో ఒకడిగా, ఆత్మీయుడుగా వచ్చాను. ఈ సినిమాకు ముందు నాగార్జున ఓసారి కలిశారు. కథ గురించి అడిగాను. ఇందులో ఒక డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. ధనుష్‌ది లీడ్ రోల్ అని చెప్పారు. ఎలా ఒప్పుకున్నావు అని అడిగా. డిఫరెంట్ రోల్ చేయాలని ఎక్కడో నాకే అనిపించింది. కొత్త వరవడికి రూట్ ఓపెన్ చేయాలనిపిస్తుంది. అలా ఈ సినిమా కుదిరింది. నేనీ సినిమా చూశాక 100% కరెక్ట్ అనిపించింది. ఈ సినిమా తర్వాత తను మరో 40 ఏళ్లు అద్భుతంగా రాణిస్తారనిపించింది. శేఖర్ కమ్ముల ఈ పాత్ర రాయడం, అది నాగ్ అంగీకరించడమే మొదటి సక్సెస్. దేవ పాత్రలో ధనుష్‌ని తప్ప ఎవరినీ ఊహించుకోలేం. ఓ సన్నివేశంలో బెగ్గర్ పాత్రలో ధనుష్‌ని గుర్తించలేకపోయా. అంతగా ఒదిగిపోయాడు. అంత స్టార్ ఇమేజ్ ఉండి ఇలాంటి క్యారెక్టర్ చేయగలిగే యాక్టర్ ఎవరైనా ఉన్నారంటే అది ఇండియాలో ధనుష్ ఒక్కరే. అంత నేచురల్‌గా క్యారెక్టర్‌లో ఇమిడిపోయారు. ఈ సినిమాతో తనకి బెస్ట్ యాక్టర్ అవార్డు రావాలి. తనకు అడ్వాన్స్ కంగ్రాజులేషన్స్ చెప్తున్నాను. ఆయనకు రాకపోతే అసలు నేషనల్ అవార్డు అనేదానికి అర్థమే లేదు. తనకి ఈ సినిమాకి అవార్డు వస్తే కనుక ప్రతి ఒక్కరికి గర్వకారణం. ఈ సినిమాను ఓ ఎక్స్‌పీరియన్స్‌లా చూశా. ఆణిముత్యాల్లాంటి సినిమాలు తీసి ప్రేక్షకుల్లో స్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారు శేఖర్. స్టేట్ రౌడీ షూటింగ్ జరుగుతున్నప్పుడు నన్ను ఓ అభిమానిలా కలిశారు. ఆరోజే సినిమా ఇండస్ట్రీలో స్థిరపడిపోవా?ని నిర్ణయించుకున్నారు.

## అలరించిన యోగా ఆంథెమ్..




అగ్ర సంగీత దర్శకుడు మణిశర్మ కంపోజిషన్‌లో, అనంత శ్రీరామ్ సాహిత్యాన్ని అందించగా, ఇషాన్ క్రియేషన్స్ సంస్థ నిర్మించిన యోగా ఆంథెమ్ సాంగ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు మారుతి విడుదల చేసి, మేకర్స్‌కి శుభాకాంక్షలు అందించారు. గీత రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ 'మనసుని, శరీరాన్ని కలిపే శక్తి యోగాకు మాత్రమే ఉంది.ఏ పేటెంట్ లేకుండా ప్రపంచానికి మన దేశం అందించిన కానుక యోగా. అన్ని భాషలవారికీ అర్థం కావాలనే ఉద్దేశ్యంతోనే దైవభాష అయిన సంస్కృతాన్ని ఈ పాటలో ఎక్కువగా వాడాను.' అని తెలిపారు. ఈ ఏడాది నిర్వహించిన యోగాంధ్ర సెలబ్రేషన్స్‌లో ఈ పాటకు ఫస్ట్ ప్రైజ్ వచ్చిందని, ఈ పాటకు అన్నీ అద్భుతంగా కుదిరాయని ఇషాన్ క్రియేషన్స్ అధినేత అశోక్ పేర్కొన్నారు.

## లోపలికి రా చెప్తా..



కొండా వెంకట రాజేంద్ర హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన హారర్ కామెడీ మూవీ 'లోపలికి రా చెప్తా'. మనిషా జష్నాని, సుస్మిత అనాలా, సాంచిరాయ్ ప్రధాన పాత్రధారులు. లక్ష్మీగణేష్ చేదెళ్ల, కొండ వెంకట రాజేంద్ర నిర్మాతలు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూలై 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. ప్రముఖ రచయిత విజేంద్రప్రసాద్ ట్రైలర్‌ని విడుదల చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. స్క్రీన్‌ప్లేలో తనకున్న పదేళ్ల అనుభవంతో ఈ చిత్రాన్ని రూపొందించానని, ఈ స్క్రిప్ట్‌లో నాలుగైదు జానర్లు ఉంటాయని, హారర్ కామెడీతో పాటు యువతకు కావాల్సిన అంశాలు కూడా ఇందులో ఉంటాయని దర్శక, నిర్మాత కొండా వెంకట రాజేంద్ర తెలిపారు. దర్శకులు కొండ విజయ్‌కుమార్ నటులు శుభలేఖ సుధాకర్, రమేష్, ప్రవీణ్ కటారి, గీత రచయిత అలరాజు కూడా మాట్లాడారు.

## ప్రతిభామూర్తులకు పురస్కారాలు



విజన్ స్టూడియోస్ 11వ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ అధినేతలు.. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన వ్యక్తులకు 'ఐకాన్స్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025' పేరిట పురస్కారాలను అందించారు. విజన్ స్టూడియోస్ వారు తొలిసారి నిర్వహించిన ఈ అవార్డ్స్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది.
రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు సినీ, వ్యాపారరంగ ప్రముఖులు కూడా ఈ ఈవెంట్‌లో అతిథులుగా పాల్గొని విజన్ స్టూడియోస్ వారికి శుభాకాంక్షలు అందించారు. టీఎఫ్‌సీసీ ఛైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్, నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సాయివెంకట్, నటి దివ్యవాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్యూడ్‌లో కురళ్‌గా

లవ్‌టుడే, డ్రాగన్ చిత్రాల ఫేం ప్రదీప్ రంగనాథన్ కథానాయకుడిగా రూపొందుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'డ్యూడ్'. 'ప్రేమలు'ఫేం మమిత బైజూ కథానాయిక. కీర్తిశ్వరన్ దర్శకుడు. మైత్రీమూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఆదివారం కథానాయిక మమితా బైజు పుట్టినరోజు సందర్భంగా, ఆమెకు శు భాకాంక్షలు అందిస్తూ..ఇందులో ఆమె పోషిస్తున్న 'కురళ్' పాత్రను పరిచయం చేస్తూ ఓ స్పెషల్ పోస్టర్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. బ్యూటీ అడ్ చార్మ్‌తో యువతను ఆకట్టుకునేలా ఈ పోస్టర్‌లో మమిత బైజు కనిపిస్తున్నారు. శరత్‌కుమార్, హృదు హరూన్, ద్రవిడ్ సెల్వం తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నికేత్ బొమ్మి, సంగీతం: సాయి అభ్యంకర్.

# వినోదభరితంగా సః కుటుంబానాం

రామ్ కిరణ్, మేఘా ఆకాష్ జంటగా నటిస్తున్న చిత్రం 'సః కుటుంబానాం'. డా.రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి ఉదయ్‌శర్మ దర్శకుడు. హెచ్.మహాదేవ్ గౌడ్ నిర్మాత. నిర్మాణం తుది దశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఫ్యామిలీమ్యాన్ అనిపించుకుంటున్న కథానాయకుడు.. ఫ్యామిలీని హేట్ చేస్తూ ఈ టీజర్‌లో కనిపిస్తున్నాడు.కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా ఇదని టీజర్ చెబుతున్నది. మణిశర్మ సంగీతం ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. బ్రహ్మానందం, సత్య, శుభలేఖ సుధాకర్, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మధు దాసరి.




## దుబాయ్‌లో గామా హంగామా..

ప్రతిష్టాత్మక గామా వేడుకకు దుబాయ్‌లోని షార్జా ఎక్స్‌పో సెంటర్ వేదిక కానుంది. దుబాయ్‌లో నాలుగేళ్లుగా, ప్రతి ఏడాదీ వైభవంగా ఈ అవార్డుల వేడుక జరిగిన నేపథ్యంలో.. ఆగస్ట్ 30న జరుగనున్న ఈ అయిదవ ఎడిషన్, తొలి నాలుగు ఎడిషన్స్‌ని మించి అత్యంత వైభవంగా జరుపనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఓ థీమ్ సాంగ్‌ను శనివారం దుబాయ్‌లో లాంచ్ చేశారు. గీతరచయిత చంద్రబోస్ రాసిన ఈ పాటను రఘు కుంచె స్వరపరచి ఆలపించారు. ఆగస్ట్ 30న టాలీవుడ్ అవార్డ్స్‌తో పాటు, ఆగస్ట్ 29న ఎక్సలెన్స్ అవార్డుల వేడుకను కూడా నిర్వహించేలా భారీగా సన్నాహాలు జరుగుతున్నాయి. హీరోలు సిద్ధు జొన్నలగడ్డ, తేజ సజ్జా, కిరణ్ అబ్బవరం, శ్రీవిష్ణు, రోషన్, మీనాక్షి చౌదరి, దక్ష నగార్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.



## కుబేర సినిమా రివ్యూ

ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ములకు ఫిల్మ్ మేకర్ గా ఇది 25వ సంవత్సరం. 2000 సంవత్సరంలో 'డాలర్ డ్రీమ్స్'తో ఆయన కెరీర్ మొదలైంది. మొదటి చిత్రంతోనే బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ గా నేషనల్ అవార్డ్ అందుకున్నాడు. ఆ తర్వాత కూడా పలు చిత్రాలకు ఉత్తమ దర్శకుడిగా నంది అవార్డు అందుకున్నాడు శేఖర్ కమ్ముల. ఆయన రూపొందించిన తొలి మల్టీస్టారర్, పాన్ ఇండియా మూవీ 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి శేఖర్ కమ్ముల సైతం నిర్మాణ భాగస్వామి. నాగార్జున, ధనుష్, రశ్మికా మందణ్ణ కీలక పాత్రలు పోషించిన 'కుబేర' ఎలా ఉందో చూద్దాం.



### కథ ఏమిటంటే...

దాదాపు 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఉన్నవారికి, లేనివారికి మధ్య వ్యత్యాసం నానాటికి పెరిగిపోతోంది తప్పితే తగ్గడం లేదు. ధనవంతులు మరీ ధనవంతులు అవుతుంటే, బీదవారు ప్రభుత్వాల సబ్సిడీలతో జీవితాల్ని వెళ్ళబుచ్చుతున్నారు. ఈ సబ్సిడీలు రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా ఇచ్చే తాయిలాలు మాదిరిగా అయిపోయాయి. ప్రభుత్వాధీనంలో ఉండాల్సిన ప్రధాన రంగాలు సైతం నిదానంగా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. వాటి ద్వారా కోటాను కోట్లు సంపాదిస్తున్న ఆ కంపెనీలే ప్రభుత్వాలను ఆటాడిస్తున్నాయి. అలాంటి ఓ కార్పొరేట్ టైకూన్ కథే 'కుబేర'.
దేశంలోనే అత్యంత ధనికుడైన నీరజ్ మిత్ర (జిమ్ సార్బ్) కు వరల్డ్ రిచెస్ట్ పర్సన్ గా నిలవాలనే కోరిక. దాంతో కేంద్ర మంత్రి సిద్ధప్ప (హరీశ్ పేరడి)తో డీల్ కుదుర్చుకుని లక్షల కోట్ల లంచం ఇచ్చి బంగాళ ఖాతంలోని ఆయిల్ డిగ్గింగ్ ఏరియాను తన వశం చేసుకుంటాడు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన లంచంలో సగం వైట్ లో, సగం బ్లాక్ లో ఇవ్వాల్సి వస్తుంది. దాంతో నిజాయితీతో నడుచుకుని జైలు పాలైన సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్ దీపక్ రాజ్ (నాగార్జున) సాయం తీసుకుంటాడు. అతన్ని జైలు నుండి బయటకు తీసుకొచ్చి... ఈ డీల్ ను ఫుల్ ఫిల్ చేసే పనిని అప్పగిస్తాడు. రంగంలోకి దిగిన దీపక్... నలుగురు బిచ్చగాళ్ళను ఎంచుకుని వారి ద్వారా కథ నడుపుతాడు. అలా వీరు ఎంచుకున్న దేవా (ధనుష్) అనే బిచ్చగాడి కారణంగా పరిస్థితులు చేజారిపోతాయి. ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు నీరజ్ ఇవ్వాల్సిన లక్షల కోట్ల లంచం ముట్ట చెప్పగలిగాడా? వరల్డ్ రిచ్చెస్ట్ పర్సన్ కావాలనుకున్న నీరజ్ కోరిక నెరవేరిందా? తిరుపతిలో బిచ్చగాడిగా ఉన్న దేవా... ప్రభుత్వాలను శాసించగలిగే కార్పొరేట్ టైకూన్ జీవితాన్ని ఎలా అల్లకల్లోలం చేశాడు? అనేది 'కుబేర' కథ.

### ఎలా ఉందంటే...

రాజకీయ నాయకులకు బినామీలు ఉన్నట్టే... కార్పొరేట్ సంస్థలు బినామీలతో షెల్ కంపెనీస్ నిర్వహిస్తుంటాయి. వాటి ద్వారా కోటానుకోట్ల ట్రాన్సాక్షన్స్ చేస్తుంటాయి. ఒకవేళ అవినీతి నిరోధక శాఖ వంటి వారు వీరిని టచ్ చేసినా... చేతికి మట్టి అంటకుండా హాయిగా దులిపేసుకుంటారు. అనామకుల పేర్లతో దందాను సజావుగా నడిపేస్తుంటారు. ఇందులో ఆ అనామకులు నలుగురు బిచ్చగాళ్ళు! అదే ఈ కథలోని కొత్తదనం. దాంతో ఇది కోట్లకు పడగలెత్తిన ఓ మల్టీ మిలియనీర్ వర్సెస్ బెగ్గర్ కథగా మారిపోయింది. వీరిద్దరి మధ్యలో కథను నడిపేది ఓ సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్!! ఇలాంటి ఓ కథను మూడు గంటల సినిమాగా తీసి... ప్రేక్షకులను మెప్పించడం అనేది చాలా కష్టసాధ్యం. దర్శకుడిగా పాతికేళ్ళ అనుభవం ఉన్న శేఖర్ కమ్ముల వల్ల కూడా అది కాలేదు. ఈ కథను మరింత విపులంగా, లోతుగా రాసుకుని ఏడెనిమిది ఎపిసోడ్స్ వెబ్ సీరిస్ తీసి ఉంటే బాగుండేది. దానికి ఇంతటి భారీ తారాగణం అవసరం కూడా ఉండదు. ఈ మధ్య కాలంలో స్టార్ హీరోలు బిచ్చగాడి పాత్రలు చేయడానికి పోటీ పడుతున్నట్టుగా ఉంది. సినిమా మొత్తం కాకపోయినా.. కొన్ని సన్నివేశాలలో అయినా ఇలా డీ గ్లామర్ గా కనిపించడం జరుగుతోంది. అప్పట్లో విజయ్ ఆంటోనీ ఏకంగా 'బిచ్చగాడు' పేరుతోనే సినిమా తీసేశాడు. అందులో మల్టీమిలియనీర్ తల్లి ఆరోగ్యం మెరుగుపడాలని బిచ్చమెత్తుతాడు. ఇందులోనూ మల్టీమిలియనీర్ అయిన విలన్ తన డబ్బుల్ని కాపాడుకోవడానికి అలాంటి పనే చేస్తాడు.

### నటీనటుల విషయానికి వస్తే...

ధనుష్ బిచ్చగాడి పాత్రలో ఒదిగిపోయాడు. అతని నటనను వంక పెట్టడానికి లేదు. నిజానికి ఇందులో ధనుష్ కంటే నాగార్జున పాత్రకే నిడివి ఎక్కువ. అతని క్యారెక్టరే 360 డిగ్రీస్ ఉంది. తీవ్ర మానసిక సంఘర్షణకు లోనయ్యే ఆ పాత్రను నాగ్ బాగానే చేశాడు. అయితే ఆ క్యారెక్టర్ కు సినిమాటిక్ ముగింపు ఇవ్వడంతో తేలిపోయింది. ఇక రశ్మిక మందణ్ణ పాత్రను చూస్తుంటే 'చూడాలని ఉంది'లో సౌందర్య గుర్తొస్తుంది. ఆమె ప్రమేయం లేకుండానే పలు సంఘటనల్లో ఇరుక్కుపోతుంది. ఈ సినిమా చేయడం కూడా అలాంటిదే అనిపిస్తోంది. రశ్మికపై చిత్రీకరించిన పాటను కూడా నిడివి దృష్ట్యా తొలగించారు. బహుశా ఓటీటీలో యాడ్ చేస్తారేమో. నటీనటుల్లో చెప్పుకోవాల్సిన మరో వ్యక్తి జిమ్ సార్బ్. కార్పొరేట్ టైకూన్ గా అదరగొట్టేశాడు. మిగిలిన వారూ సందర్భోచితంగా నటించారు. నాగ్ భార్య పాత్రను సునయన చేసింది. నిజానికి నాగార్జున కార్పొరేట్ టైకూన్ పాత్ర చేసి ఉంటే... ఈ మూవీ మరో రకంగా ఉండి ఉండేది.
సినిమాలోని నటీనటులే కాదు టెక్నీషియన్స్ సైతం బాగానే కష్టపడ్డారు. కానీ ఎంచుకున్న కథలో దమ్ములేకపోవడం, దాన్ని సరిగా తెర మీద ప్రెజెంట్ చేయకపోవడంతో ప్రేక్షకులు నిరాశకు గురికాకతప్పదు. పాటలు, వాటి సిట్యుయేషన్స్ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బెటర్. దేవిశ్రీ ప్రసాద్ సమకూర్చిన ట్యూన్స్ లిరికల్ వీడియోస్ గా వచ్చినప్పుడు బాగున్నా... సినిమాలో చూస్తే ఎందుకో ఆ ఇంపాక్ట్ కలగలేదు. సగటు ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని కథను రాసుకుని శేఖర్ కమ్ముల తప్పుచేశారని పిస్తుంది. దాన్ని ఎంత గొప్ప నటీనటులతో ఎంత అద్భుతంగా తీసినా... పునాది లేని భవంతికి మెరుగులు దిద్దినట్టు అయిపోయింది. ఈ మూవీని పాన్ ఇండియా స్థాయిలో తీశారు కాబట్టి నిర్మాతలకు ఇది 'కుబేర' కావచ్చు. బట్... ఆశగా థియేటర్ కు వెళ్ళిన ప్రేక్షకులను కుదేలును చేసింది.

## అరుదైన అవార్డును అందుకున్న రాజాసాబ్ బ్యూటీ

మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ అరుదైన అవార్డును అందుకుంది. ముంబైలో జరిగిన ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్ లో పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ గా అవార్డును దక్కించుకుంది. ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్.. ఓటీటీ, వెబ్ ఎంటర్ టైన్ మెంట్ కు సంబంధించిన బిగ్గెస్ట్ అవార్డ్స్ గా ఈ సంస్థకు పేరుంది. ఇక ఈ అవార్డును అందుకున్న మాళవిక.. తన ఆనందాన్ని అభిమానులతో పంచుకుంది. ఆ వేడుకకు సంబంధించిన ఫోటోలను షేర్ చేస్తూ.. ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్ బృందానికి ధన్యవాదాలు తెలిపింది. అంతేకాకుండా తనను ఇంత గ్లామర్ గా చూపించడం తో పాటు ఆ వేడుక మొత్తం తనను ఎంతో సరదాగా, మరింత ఫన్ గా ఉంచిన తన టీమ్ కు పెద్ద హాగ్ ఇస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం మాళవిక ఫొటోస్ నెట్టింట వైరల్ గా మారాయి. మాళవిక మోహనన్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ %ఖఎ% గుహన్ కుమార్తెగా మాళవిక ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అయితే సొంతగడ్డపై విజయాన్ని అందుకోలేకపోయిన మాళవిక తమిళ్ లో విజయ్ సరసన మాస్టర్ సినిమాతో ఎంట్రీ ఇచ్చి ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ తరువాత ధనుష్, విక్రమ్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక ది రాజాసాబ్ సినిమాతో మాళవిక తెలుగుకు పరిచయం కానుంది. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి మారుతీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికతో పాటు నిధి అగర్వాల్, రిద్ది కుమార్ కూడా నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన టీజర్ లో మాళవిక హైలైట్ గా కనిపించింది. రాజాసాబ్ అనౌన్స్ చేసినప్పటి నుంచి అందులో హీరోయిన్ గా మాళవిక పేరు వినిపిస్తూనే ఉంది. ఇక ఎప్పుడైతే ఆమె సినిమాలో ఉంది అని తెలిసిందో ప్రభాస్ ఫ్యాన్స్.. ఆమెను ఫాలో అవ్వడం మొదలుపెట్టారు. నిత్యం హాట్ హాట్ ఫోటోలను షేర్ చేస్తూ సోషల్ మీడియాను హీట్టెక్కిస్తూ ఉండే మాళవికకు రాజాసాబ్ హిట్ ను ఇస్తుందో లేదో చూడాలంటే డిసెంబర్ 5 న ఆ సినిమా రిలీజ్ అయ్యేవరకు ఆగాల్సిందే.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609